జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 16 సంచిక 124 విశాఖపట్నం బుధవారం 27 డిసెంబరు 2023 8 పేజీలు వెల : 5.00




### అందరూ పాల్గొనే గొప్ప పండుగ..

# ‘ఆడుదాం.. ఆంధ్రా’

## ‘ఆడుదాం.. ఆంధ్రా’ టోర్నమెంట్‌ను ప్రారంభించిన జగన్



గుంటూరు: “గ్రామస్థాయిలోని ప్రతిభ గల క్రీడాకారులను వెలికితీసేందుకు, మన పిల్లలను జాతీయ అంతర్జా తీయ స్థాయిలో ఆడించేందుకు మన రాష్ట్ర ప్రభుత్వం ‘ఆడుదాం.. ఆంధ్రా’ టోర్నీ నిర్వహిస్తోంది. నేటి నుంచి మొదలవుతున్న ఈ క్రీడా సంబరాలు దేశ చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలబడిపో తాయని చెప్పడానికి గర్వపడు తున్నా.. ఈ టోర్నీ ఫిబ్రవరి 10వ తేదీ వరకు (47) రోజుల పాటు ఊరూరా పండుగ వాతావరణంలో జరుగుతుంది. ఇది అందరూ పాల్గొనే గొప్ప పండుగగా చరిత్రలో నిలిచిపోతుంది” అని ముఖ్యమంత్రి జగన్ అన్నారు. గుంటూరు జిల్లా నల్లపాడులోని లయోలా పబ్లిక్ స్కూల్‌లో ‘ఆడుదాం.. ఆంధ్రా’ టోర్నమెంట్‌ను సీఎం వైయస్ జగన్ లాంఛనంగా ప్రారంభించారు. అంతకుముందు క్రీడాకా రులకు పంపిణీ చేయబోయే కిట్లను పంపిణీ చేశారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి సీఎం వైయస్ జగన్ ప్రసంగిస్తూ, ఆడుదాం.. ఆంధ్రా కార్యక్రమం వెనుక మన ప్రభుత్వానికి రెండు ప్రధాన ఉద్దేశాలు ఉన్నాయని చెప్పారు. గ్రామస్థాయిలోని ఆణిముత్యాలను వెలికితీసి వారిని ప్రపంచానికి పరిచయం చేయడం ఒకటైతే.. వ్యాయామం, క్రీడల వల్ల అనారోగ్య సమస్యలు దూరమైపోతాయనేది రెండో ఉద్దేశమని అన్నారు. ఈ రెండు ప్రధానమైన ఉద్దేశాలను అచీవ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం నుంచి మండల స్థాయి వరకు వచ్చిన తరువాత, మండల స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయికి టీమ్‌లు వస్తాయో.. ఆ టీమ్‌లో నుంచి ఆణిముత్యాలను వెతికేందుకు ప్రొఫెషనల్ లీగ్‌లో ఉన్న టీమ్స్ అన్ని రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసి ఆ పిల్లలకు తోడ్పాటు ఇచ్చేందుకు, సహాయంగా ఉంటాయి. ప్రతిభ కలిగిన వారిని ఆణిముత్యాలుగా మలిచే కార్యక్రమంలో భాగస్వాములు అయ్యేందుకు టీమ్‌లు ముందుకు వచ్చాయి.

(మిగతా 3లో..)

## ఫిషింగ్ బోటులో గ్యాస్ లీక్.. ఇద్దరు కర్నూల్ వాసులు మృతి..



ముంబై. ప్రజాపాలన ప్రతినిధి: ముంబై తీరంలో ఘోర ప్రమాదం జరిగింది. చేపల వేటకు వెళ్లే బోటులో విషవాయువులు రావడంతో ముగ్గురు వ్యక్తులు మరణించారు. మృతుల్లో ఇద్దరు తెలుగువారు ఉన్నారు. ఈ ఘటన న్యూ ఫిష్ జెట్టీ సమీపంలో అంజనీ పుత్ర IND-MH-7-MM-1664 అనే ఫిషింగ్ బోట్‌లో ఉదయం 11 గంటల సమయంలో జరిగినట్లు ఎల్లోగేట్ ఠాణా పోలీసులు తెలిపారు. ఘటనపై విచారణ జరుపుతున్నట్లు వెల్లడించారు.. కిరణ్‌భాయ్ ఈశ్వర్‌భాయ్ తాండెల్ (43) అనే వ్యక్తి చేపల వేట కోసం సముద్రంలోకి వెళ్లాడు. కొంత ముందుకు వెళ్లిన తర్వాత.. పడవలో గ్యాస్ లీకేజీ కారణంగా అపస్మారక స్థితికి చేరుకున్నాడు. అతడిని చూసేందుకు మరో వ్యక్తి వెళ్లగా.. అతడు కూడా స్పృహతప్పి పడిపోయాడు. ఇలా ఒకరి తర్వాత మరొకరుగా.. మొత్తం ఆరుగురు వ్యక్తులు అపస్మారక స్థితికి చేరడంతో.. వారిని జేజే ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న వారిలో బి.శ్రీనివాస్ ఆనంద్ యాదవ్ (35 ఏళ్లు), బోటు యజమాని నాగా డాన్ సంజయ్ (27) చనిపోయారు. వీరిద్దరు ఏపీలోని కర్నూలు జిల్లాకు చెందిన వారిగా పోలీసులు తెలిపారు. సురేష్ నిమునా (28) అనే మరో వ్యక్తి పరిస్థితి విషమంగా ఉందని.. అతడికి వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తునన్నట్లు వెల్లడించారు. మిగతా ముగ్గురి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని పేర్కొన్నారు. ఈ ఘటనపై మెరైన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## బిహెచ్ఇఎల్ అభివృద్ధి పనులను పరిశీలించిన పురందేశ్వరి



పామర్రు( కృష్ణాజిల్లా): కేంద్ర ప్రభుత్వ నిధులతో జరిగే అభివృద్ధి పనులను తన పర్యటనలో భాగంగా సందర్శిస్తున్నట్లు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు, కేంద్ర మాజీ మంత్రి దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. కృష్ణాజిల్లా పామర్రు మండలం నిమ్మకూరు గ్రామంలో కేంద్ర ప్రభుత్వ నిధులు రూ. 350 వ్యయంతో నిర్మిస్తున్న భారత్ హెవీ ఎలక్ట్రికల్స్( బెల్) విస్తరణ పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా పురందరేశ్వరి మీడియాతో మాట్లాడుతూ యుద్ధ రంగంలో అవసరమైన ఎలక్ట్రానిక్స్ వస్తువులు ఉత్పత్తి చేసే పరిశ్రమ యూనిట్ బెల్ కంపెనీ నిమ్మకూరులో విస్తరించినట్లు తెలిపారు. రక్షణ రంగంలో ఉపయోగించే అత్యాధునిక పరికరాలను ఇక్కడ తయారు చేస్తారని చెప్పారు. శత్రువుల ఉనికిని కనిపెట్టే అత్యాధునికమైన పరికరాలను ఉత్పత్తి చేస్తారని చెప్పారు. ఈ నిర్మాణ పనులు 2021 నాటికి పూర్తి కావలసి ఉండగా, కరోనా వల్ల జాప్యం జరిగిందని వెల్లడించారు. జనవరి చివరివారం లోగాని, ఫిబ్రవరిలో గాని పనులు పూర్తి చేసుకుని ఉత్పత్తి ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.

## తెలుగు రాష్ట్రాల్లో చలిపులి పంజా.!



అమరావతి: తెలుగు రాష్ట్రాలు చలితీవ్రతతో గజగజలాడుతున్నాయి. రాత్రి ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. తెల్లవారి 7 గంటలైనా సూర్యుడు కనిపించని పరిస్తితి నెలకొంది. ఓ వైపు పొగమంచు. మరోవైపు విపరీతమైన చలితో ప్రజలు ఇళ్లనుంచి బయటకు రావాలంటే భయపడుతున్నారు. చలినుంచి ఉపశమనం కోసం చలిమంటలను ఆశ్రయిస్తున్నారు. పొమంచు కమ్మేయడంతో రహదారులు కనిపించక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వికారాబాద్ జిల్లా తాండూరులో పొగమంచుకమ్మేసింది. రికార్డుస్థాయిలో ఉష్ణోగ్రతలు 8 డిగ్రీలకు పడిపోయాయి. మరోవైపు యాదాద్రిలోనూ పొగమంచు కమ్మేయడంతో ఇటు స్థానికులు భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తీవ్రమైన పొగమంచు కురుస్తుండటంతో స్కూళ్లకు వెళ్లే విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. విద్యార్థులు స్కూలుకు వెళ్లాలంటే భయపడుతున్నారు. ఇటు హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారిపై మంచు కురుస్తుండడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. పొగమంచుకమ్మేయడంతో రహదారులు కనిపించక అవస్థలు పడుతున్నారు. మరోవైపు దట్టంగా అలముకున్న పొగ మంచు ప్రకృతి ప్రేమికులను ఆకట్టుకంటోంది. తెల్లవారుజామును కురుస్తున్న మంచు తుంపరలను ప్రకృతి ప్రేమికులు ఎంజాయ్ చేస్తున్నారు. అల్లూరి జిల్లా పాడేరు ఏజెన్సీలో కాశ్మీరును తలపిస్తున్నాయి మంచు కొండలు. సూర్యోదయం వేళ వెండికొండల్లా మెరుస్తున్న వంజంగి మేఘాలకొండ అందాలను ఆస్వాదించేందుకు పర్యాటకులు పోటెత్తుతున్నారు. కాగా పాడేరును దట్టమైన పొగమంచు కమ్మేసింది. ఇక్కడి ఉష్ణోగ్రతలు 11కీ డిగ్రీలుగా నమోదు అయ్యాయి.

ఆల్ తెలుగు ప్రజాపార్టీ ప్రగతి వరాలు



## క్రీడాకారులను ప్రోత్సహించటమే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమ లక్ష్యం: తహసీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు



చీరాల, డిసెంబర్ 26, ప్రజాపాలన : క్రీడాకారులను ప్రోత్స హించటమే లక్ష్యంగా,క్రీడలను అభివృద్ధి చేయడమే ధ్యేయంగా, ముఖ్యమంత్రి జగన్ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టడం ప్రశంసనీయమని, తహసిల్దార్ జీవిగుంట ప్రభాకరరావు అన్నారు. చీరాలమండలం ఈపూరు పాలెంలో, ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని తహసీల్దార్ ప్రభాకరరావు ప్రారంభించారు. తొలుత క్రీడాకారులను పరిచయం చేసుకుని, బాగా ఆడి, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయస్థాయి పోటీలలో, రాణించే స్థాయికి ఎదగాలన్న ఆకాంక్షను వ్యక్తం చేసి, శుభాకాంక్షలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలోని, ఆణిముత్యాల్లాంటి క్రీడాకారులను గుర్తించేందుకు ఈ పోటీలు దోహదపడతాయన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమం లో చీరాల జడ్పిటిసి సభ్యురాలు ఆకురాతి పద్మినీ దేవి, ఆయా శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

## క్రీడా కారులను ప్రోత్సహించేలా ముఖ్యమంత్రి జగన్ ఆలోచన ప్రశంసనీయం: ఎంపీడీవో నేతాజీ



వేటపాలెం, డిసెంబర్ 26, ప్రజాపాలన : గ్రామీణ క్రీడలైన కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ వంటి క్రీడలలో, నైపుణ్యం ఉన్న క్రీడాకారులను గుర్తించి, వారిని ప్రోత్సహించి, క్రీడాభివృద్ధికి బాటవేసే దిశగా, ముఖ్యమంత్రి జగన్ ఆలోచన ప్రశంసనీయమని, మండల పరిషత్ అభివృద్ధి అధికారి(ఎంపీడీవో)నేతాజీ అన్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా, వేటపాలెం మండలం, కొత్తపేట పంచాయతీ పరిధిలోని, రావి జయ లక్ష్మి సుబ్బారాయుడు కళ్యాణమండపంలో షటిల్ బాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని, మండల పరిషత్ అభివృద్ధి అధికారి నేతాజి తెలిపారు. నేటి నుండి నలభై ఐదు రోజుల పాటు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తలపెట్టిన, ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం కొనసాగుతుంద న్నారు. తొలుత ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించి, క్రీడాకారులను పరిచయం చేసుకుని, వారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్ర మంలో చీరాల మునిసిపల్ కో-ఆప్షన్ సభ్యులు హ్యూమయూన్ కబీర్, పలువురు షటిల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రా" క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు



కంచికచర్లడిసెంబర్26(ప్రజాపాలనప్రతినిధి):క్రీడాకారుల ఉజ్వల భవిష్యత్తుకై "ఆడుదాం ఆంధ్రా" నిర్వహ ణ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ,జుజ్జూరు మరియు గండేపల్లి, గ్రామాల్లోని జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటుచేసిన "ఆడుదాం ఆంధ్రా" క్రీడా పోటీలను శాసనసభ్యులు డాక్టర్ మొం డితోక జగన్ మోహన్ రావు మంగళవారం ప్రారంభిం చారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకొ ని, వారితో కొద్దిసేపు క్రికెట్, వాలీబాల్ ఆటల్లో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ము ఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆ డుదాం ఆంధ్రా క్రీడా పోటీలను అత్యంత ప్రతిష్టాత్మకం గా నిర్వహిస్తుందని చెప్పారు. ఉరుకుల పరుగుల జీ వితంలో దేహదారుఢ్యం, శారీరక వ్యాయామం విలు వను చాటి చెప్పడంతో పాటు.. ప్రతిభావంతులైన క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు అందించే లక్ష్యంతో ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా క్రీడోత్సవాలను నిర్వహి స్తుందని చెప్పారు. 15 ఏళ్ళు పైబడిన పురుషులు, మహిళలను క్రీడల వైపు ప్రోత్సహిస్తూ.. గ్రామ / వార్డు సచివాలయ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు క్రీడా పోటీలను పండుగ వాతావరణంలో నిర్వహించేలా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను చేసిందన్నారు. క్రికెట్, వా లీబాల్, బ్యాట్మెంటన్, ఖోఖో, కబడ్డీ క్రీడాకారులకు అ వసరమైన 5.09 లక్షల స్పోర్ట్స్ కిట్లను ప్రతి సచివాలయానికి ప్రభుత్వ సరఫరా చేసిందని.. 34.19 లక్షల మంది క్రీడాకారులు పలు విభాగాల్లో పోటీపడేందుకు రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు వివరించారు. కావున నంది గామ నియోజకవర్గ క్రీడాకారులందరూ తమ ప్రతిభ ను కనబరిచి, రాష్ట్రస్థాయి వరకు వెళ్లి అక్కడవిజ యం సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కంచికచర్ల వీరులపాడు జడ్పిటిసిలు వేల్పుల ప్రశాంతి అమర్లపూడి కీర్తి సౌజన్య పరిటాల సర్పంచ్ యద్దనపూడి ఆనంద జ్యోత్స్న వీరులపాడు ఎంపీపీ కోటేరు లక్ష్మిషేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనా జ్ బేగం పరిటాల రాము మార్త శ్రీనివాసరావు కోటేరు ముత్తారెడ్డి ఆవుల రమేష్ బాబు స్థానిక ప్రజాప్రతిని ధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు, ప్రభుత్వ పాఠశాలల పీఈటీలు, తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత ఘనంగా దత్త జయంతి వేడుకలు



వేటపాలెం, డిసెంబర్ 26, ప్రజాపాలన : వేటపాలెం మండలం కొత్తపాలెం రోడ్‌లో గల, శ్రీ క్షిప్ర ప్రసన్నదత్త క్షేత్రం నందు శ్రీ దత్తాత్రేయ స్వామి వారి జయంతి వేడుకలను, అత్యంత ఘనంగా నిర్వహించారు. పంచామృతాలతో స్వామి వారికి అభిషేకం చేసి, సర్వాంగ సుందరంగా అలంకరించి,ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీ మహాలక్ష్మి మంత్ర లిఖిత పుస్తకాలను, మహాలక్ష్మిపీఠం నందు వుంచి నిక్షిప్తం చేసి, దత్త యజ్ఞం నిర్వహించారు. శ్రీ చైతన్యభారతి డిగ్రీ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. తదుపరి క్షేత్ర కన్వీనర్ కె.ప్రమీలా దేవి, అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు లు మాట్లాడుతూ, దత్తక్షేత్రం నందు కోరుకొన్న కోర్కెల సాఫల్యతకు, 21 ప్రదక్ష ణలు చేసినచో సంకల్పం సిద్ధిస్తుందని, భక్తుల నమ్మకమని, దత్తక్షేత్రానికి అనేక ప్రాంతాలనుండి వేలాది మంది భక్తులు రావటం ఎంతో ఆనం దంగా ఉందన్నారు.శ్రీ దత్తాత్రేయుని జయంతి వేడుకలను, ప్రతీ ఏటా ఎంతో వైభవంగా నిర్వహించేందుకు, భక్తుల ఆర్థిక సహాయం చాలా గొప్పదని, వారికి యీ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.శ్రీ చైతన్యభారతి డిగ్రీ కళాశాల విద్యార్థినీ, విద్యార్థుల ఆధ్వర్యంలో,భక్తులందరికి అన్నప్రసాద వితరణ జరిగింది.ఈ సందర్భంగా వారికి ఆలయ కమిటీ వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, భక్తు లు, విద్యార్థులు, ఈ విధంగా సేవాకార్యక్రమంలో పాల్గొనటం, చాలా సంతోషంగా ఉందని, రాబోవు కాలంలో వారిలో సేవాతత్వం అలవడు తుందన్నారు. కార్యక్రమంలో ఆలయ సహాయ కార్యదర్శి కరణం మురళీ కృష్ణ, కోశాధికారి గుర్రం రంగనాయకులు, హైమావతి బండ్లచంద్ర, మారుపోకల లక్ష్మి, భువనేశ్వరి, వసంతరావు, సుకర్ణబాబు,ఉపాధ్యక్షులు కరణం కోటేశ్వరరావు, కొల్లూరి గోపాలరావు, బండారుపల్లి హేమంత్ కుమార్, గొడవర్తి రామకృష్ణ, వంకా శ్రీనివాసరావు, రాజేశ్వరి, కుమారి, నున్నా నాని, ముంగర రాంబాబు, లీలానందం, తదితర ప్రముఖులు, పెద్దసంఖ్యలో భక్తులు, శ్రీ చైతన్య భారతి డిగ్రీ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీలోకి వలసల పర్వం

## కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే ఏలూరి

**సంతరావూరు, మార్టూరు, అనంతవరం, గ్రామాలనుంచి భారీ చేరికలు**



పర్చూరు, డిసెంబర్ 26, ప్రజాపాలన : పర్చూరు తెలుగుదేశం పార్టీలోకి వలసల పర్వం ఊపందుకుంది.తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్ల మెంటు అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సమక్షంలో, తెలుగుదేశం పార్టీలో చేరేందుకు,వివిధ పార్టీలకు చెందిన నాయ కులు క్యూ కడుతున్నారు.ఎమ్మెల్యే ఏలూరి చేసిన అభివృద్ధి, సంక్షేమానికి, ప్రజలు ఆయన వెంట నడిచేందుకు సన్నద్ధమవుతున్నారు.మంగళ వారం అనంతవరం ఎస్సీ కాలనీకి చెందిన 20 కుటుంబాలు, ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరాయి. వారికి ఎమ్మెల్యే ఏలూరి తెలుగుదేశంపార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిలో సవరపు రాజేష్, జంగా రాజేష్, మద్దిరాల రాజా, దేవరపల్లి జీవ, కూరాకుల రమేష్, తిరుపతి రాంబాబు, దేవరపల్లి దానయ్య, కోటి, రాజారావులతోపాటు, పలుకుటుంబాలు పార్టీలో చేరాయి. అలాగే మార్టూరుకు చెందిన మంద కిషోర్‌కు, ఎమ్మెల్యే ఏలూరి కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. సంతరావూరు బీసీ కాలనీకి చెంది న వడ్డే రాజులు 20 కుటుంబాలు తన్నీరు కృష్ణ ఆధ్వర్యంలో, ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఇటీవల నియోజక వర్గంలో పోతుకట్ల గ్రామానికి చెందిన వైసిపి నేత గండికోట చిన్న వీరయ్య ఆధ్వర్యంలో, 20 కుటుంబాలు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలు గుదేశం పార్టీలో చేరాయి.

## డ్వాక్రా మహిళలు ఆర్థికంగా ఎదగడమే లక్ష్యంగా ఈ ఆసరా పథకం ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు



కంచికచర్ల డిసెంబర్ 26 ప్రజా పాలన ప్రతిని ధి.రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వచ్చే నెల జనవరి 10వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న డ్వాక్రా మహిళలకు ఆసరా పథకం క్రింద నాలుగో విడత సొ మ్మును నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమ చేయ డం జరుగుతుందని ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ సరా పథకం క్రింద నాలుగో విడత సోమ్మును విడుద ల చేస్తున్న సందర్భంగా మన ఎన్టీఆర్ జిల్లా లో దా దాపు రెండు లక్షల మందికి 179 కోట్ల రూపాయలు ఆసరా పథకం క్రింద పెండింగ్ ఉ న్న మొత్తం రావడం జరుగుతుందని,ఈ పథకం ద్వారా నాలుగు విడతలు కలుపుకుంటే దాదాపు 700 కోట్ల రూపాయలు డ్వాక్రా మహిళలు గా ఉండి 2019 ఏప్రిల్ 30 నాటికి బ్యాం కు ఖాతాలో వారికి ఉన్న రుణాలు సక్రమంగా కడు తు వారికి ఉన్న బాకీ లను ప్రభుత్వమే నాలుగు విడ తలుగా కట్టేదానినే వైఎస్ ఆసరా పథకం అని ,ఇలా సంవత్సరానికి వచ్చే 179 కోట్ల రూపాయలు వారు ఇంటి దగ్గర కూర్చుని వ్యాపారాలు చేసుకొనేందుకు వారికి అవగాహన కల్పించే కార్యక్రమం చేపడుతు న్నామని,, వచ్చే సోమ్ము వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందని, కావున ఆన్ లైన్ ద్వారా వారి బ్యాంకు ఖాతాలో చెక్ చేయడం వారి ఎక్కౌంట్ సరి గా ఉ న్నదా లేదా బయోమెట్రిక్ ద్వారా చూడడం జ రుగుతుందని తెలిపారు. వారికి వచ్చిన సోమ్ము ఏ విధంగా ఖర్చు చేసేది, ఏ వ్యాపారం చేసుకుంటరు అ నే విషయం కూడా ఆన్ లైన్ ద్వారా తెలియపరచ లని, 10వ తారీఖు వచ్చే నాటికి దానికి తోడుగా స్త్రీ నిధి, బ్యాంకు లింకేజ్,ఉన్నతి,ప్రతి ఒక్క సభ్యురాలు ఏదో ఒక వ్యాపారం చేసుకుని ఆర్థికంగా ఎదగడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న ఈ కార్యక్రమాని అందరూ సద్వినియో గం చేసుకోవాలని, భవిష్యత్తులో ఏ కుటుంబం ఆర్థి కంగా ఇబ్బంది పడకుండదనే సంకల్పంతో అందరం కలిసి పనిచేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం కోట భాస్కరరావు సిసి యశోద బుక్ కీపర్ లక్ష్మి కుమారి పాల్గొన్నారు

## ఆంధ్ర రాష్ట్రంలో విశ్వాసం లేని వ్యక్తి జగన్మోహన్ రెడ్డి ఒకరే: ముద్దరబోయిన

నూజివీడు: ఆంధ్ర రాష్ట్రంలో విశ్వాసం లేని వ్యక్తి జగన్మోహన్ రెడ్డి ఒకరేనని నూజివీడు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. టిడిపి కార్యాలయంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తన అవసరాల కోసం ఎవరినైనా మోసగించగల సమర్థుడు జగన్ రెడ్డి అన్నారు. అమరావతిలోని ఇల్లు కట్టుకుంటున్నాను, అమరావతి రాజధాని బ్రహ్మాండంగా కడతాను అన్న జగన్ రెడ్డి ఆ మాట నిలబెట్టుకోలేదన్నారు. అక్క, చెల్లెమ్మలకు మద్యపాన నిషేధాన్ని కానుకగా ఇస్తానన్నవాడు ఆ మద్యంపై వచ్చే ఆదాయాన్ని బ్యాంకులకు తాకట్టు పెట్టాడన్నారు. అది నాణ్యమైన మద్యం ఇస్తున్నాడా అంటే కల్తీ మద్యం ఇచ్చి అక్క చెల్లెమ్మల పుస్తెలను తెంచుతున్నాడని, మరోవైపు సిపిఎస్ రద్దు చేస్తానని ప్రభుత్వ ఉద్యోగులను, చివరకు తాను నియమించిన వాలంటీర్లను సైతం మోసగిస్తూ రాష్ట్ర ప్రజల విశ్వసనీయతను కోల్పోయాడన్నారు. అన్న వస్తున్నాడు అన్ని తగ్గించేస్తాడని చెప్పమన్న జగన్ రెడ్డి తన పాలనలో ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి 64వేల కోట్ల రూపాయల భారాన్ని రాష్ట్ర ప్రజలపై మోపాడన్నారు. చివరికి బడుగు బలహీన వర్గాలను సైతం దోపిడీ చేసిన ఘనుడు జగన్ రెడ్డి అన్నారు. లక్ష 14వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారి మళ్ళించడమే కాక 120 సంక్షేమపథకాలను రద్దు చేశాడన్నారు. 14 లక్షల ఎకరాల ఏసైన్మెంట్ భూములను కబ్జా చేసి, లక్ష నలభై వేల బ్యాక్ లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయకుండా సామాజిక న్యాయాన్ని గొంతు కోసిన ఘనుడు జగన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో నూజివీడు నియోజకవర్గ పరిశీలకులు బొడ్డు వేణుగోపాలరావు, నూజివీడు, ఆగిరిపల్లి, చాట్రాయి మండల పార్టీ అధ్యక్షులు ముసునూరు రాజా, మల్లవల్లి కోటేశ్వరరావు, మరిడి చిట్టిబాబు, పట్టణ పార్టీ అధ్యక్షులు మలిశెట్టి జగదీష్, పట్టణ, మండల, క్లస్టర్ ఇంచార్జు, నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

## వై.ఎన్ లో ఎగ్జిక్యూటివ్ ఇంటరాక్షన్ ప్రోగ్రాం




నరసాపురం, డిసెంబర్ 26 (ప్రజాపాలన ప్రతినిధి) :డాక్టర్ సి.యస్ రావు పీజీ సెంటర్, వై.యన్ కళాశాల ఎంబీఏ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మంగళవారం ఎక్జిక్యూటివ్ ఇంటరాక్షన్ ప్రోగ్రామ్ నిర్వహించారు. కళాశాలలో 1995-94 సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థి మైఖేల్ ఎనోక్, సీనియర్ కన్సల్టెంట్ బెంగుళూరు ఈ కార్యక్రమానికి హాజరై విద్యార్థులు ప్రస్తుత పోటీ ప్రపంచంతో ఎలా పోటీ పడాలనే అంశంపై విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ బ్యాంకింగ్ రంగం దేశాభివృద్ధికి ఎలా ఉపయోగపడుతుందో వివరించారు. బ్యాంకింగులో ఉ న్న అవకాశాలను, సేవలను విద్యార్థలకు వివరించారు. కమ్యూనికేషన్ స్కిల్స్, కంప్యూటర్ స్కిల్స్ తోపాటు జనరల్ నాలెడ్జ్, మెంటల్ ఆప్టిట్యూడ్, న్యూమరికల్ ఎబిలిటీలను ఈ విధంగా పెంచుకోవాలో విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ ఆర్ పార్థసారథి, హెచ్.ఆర్.డి డైరెక్టర్ డాక్టర్ సి.హెచ్. శ్రీనివాస్, కళాశాల డీన్, అకడమిక్ అఫైర్స్ డాక్టర్ జి. శ్రీరామకృష్ణ, సీనియర్ అధ్యాపకులు డాక్టర్ అందే వెంకటరమణ, ఇ. ప్రభాకర్, కె. గీతా ప్రియదర్శిని, పి. మారుతిరావు, పి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం కాలువలో పడి యువకుడు మృతి




గోకవరం, ప్రజా పాలన డిసెంబర్ 26: గోకవరం మండలం అచ్చుతాపురం గ్రామంలో గల పోలవరం కాలువలో పడి గణపతి (35) అనే యువకుడు మంగళవారం మృతి చెందాడు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి కోరుకొండ మండలం రాఘవపురం గ్రామానికి చెందిన బైరి గణపతి అనే యువకుడు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. బాధితుడు గణపతి రాజమండ్రిలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అచ్చుతాపురం గ్రామంలోని బంధువుల ఇంటికి వచ్చాడు. తెల్లవారుజామునే గణపతి అచ్చుతాపురం గ్రామ శివారులో గల పోలవరం కాలువలో పడి మృతి చెందాడు. మృతునికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. గణపతి కాలువలో పడి మృతి చెందిన సంఘటన స్థానికులు పోలీస్ స్టేషన్ కు ఫోన్ చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## క్రీడలు యువతి యువకుల్లో శారీరక దారుఢ్యమును ను పెంపొందిస్తాయి: ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు



గోకవరం ప్రజా పాలన డిసెంబర్ 26: క్రీడలు యువతి యువకుల్లో మానసిక శారీరక దారుఢ్యాన్నిన పెంపొందిస్తాయని ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు అన్నారు. గోకవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమం ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామస్థాయి, నుంచి నిర్వహించే ఈ క్రీడా పోటీలు తదుపరి మండల స్థాయి, నియోజకవర్గస్థాయి, జిల్లాస్థాయి, అనంతరం రాష్ట్రస్థాయి,లో కూడా నిర్వహిస్తారని అన్నారు. రాష్ట్ర స్థాయిలో విజేతలైన క్రీడాకారులకు ప్రభుత్వం అపూర్వమైన బహుమతులు అందచేస్తాయని అన్నారు. కావున ప్రతి క్రీడాకారుడు ఈ ఆడుతాం- ఆంధ్ర క్రీడా కార్యక్రమములో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దాసరి శ్రీరంగ రమేష్, ఎంపీడీవో కే పద్మజ్యోతి, తహసిల్దార్ ఏ శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ మడకి. మైనర్ బాబు, ఎంపీటీసీ తోలేటి రమ్యశ్రీ ప్రసాద్, గ్రామ సర్పంచ్ కొమరం శ్రావణి, తదితరులు పాల్గొన్నారు

## అపరిస్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వాలంటీర్ల ప్రదర్శన, ధర్నా



గోకవరం ప్రజా పాలన డిసెంబర్ 26అపరిస్కృతంగా ఉన్న తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం గోకవరంలో వాలంటీర్ల ప్రదర్శన, ధర్నా, కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని గ్రామ వాలంటీర్లు అందరూ తొలిత గ్రామపంచాయతీ కార్యాలయం నుండి మెయిన్ రోడ్డు మీదుగా ప్రదర్శనగా మండల పరిషత్ కార్యాలయం వరకు వెళ్లి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాలంటీర్లు మాట్లాడుతూ తమను స్వచ్ఛంద సేవకులుగా కాకుండా ఔట్సోర్సింగ్ సిబ్బందిగా గాని, కాంట్రాక్టు ఉద్యోగులుగా గాని, గుర్తించాలని అన్నారు. వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని వేతనాలు పెంచాలని గ్రామపంచాయతీ సిబ్బంది వలె తమను కూడా రెగ్యులర్ చేయాలని వాలంటీర్ల వ్యవస్థ ప్రభుత్వం ఆధీనంలో ఉండాలని వాలంటీర్లకు కనీసం నెలకు 18 వేల రూపాయలు జీతం ఇవ్వాలని వాలంటరీ వ్యవస్థకు గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు మరింత చేరువుగా చేయాలన్నారు. తమ డిమాండ్ల పరిష్కారం కోసం ఈనెల 25 26 తారీకుల్లో ఎండిఓ కార్యాలయం, పంచాయతీ కార్యాలయం వద్ద ధర్నాలు చేపడతామన్నారు. అనంతరం ఈనెల 27 28 తారీకుల్లో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాలు చేపట్టి నిరసన తెలియజేస్తామన్నారు తమ సమస్యలు పరిష్కారం కానీ ఎడల ఈనెల 29వ తేదీ నుండి నిరవధిక సమ్మె చేపట్టి విధులను పరిష్కరిస్తామన్నారు.

## పిఠాపురం నియోజకవర్గంలో మారుతున్న సమీకరణాలు



పిఠాపురం: సిట్టింగ్ ఎమ్మెల్యే పెండెం దొరబాబు జనసేన పార్టీలోకి వెళ్తున్నాడని ప్రచారాలు అది నిజం కాదంటున్న దొరబాబు కాపీ రైట్స్ కోసమే మీ డియా వాళ్ళు తప్పు దారి పట్టిస్తున్నారని దొరబాబు కౌంటర్ ఇచ్చారు.కాకినాడ జిల్లా పిఠాపురం ని యోజకవర్గం ప్రస్తుతం ఎమ్మెల్యే పెండెం దొరబాబు జనసేన పార్టీలోకి వెళ్తున్నట్లు ప్రచారం ముమ్మరంగాగా అవుతున్నాయి అయితే ఇటీవల వచ్చిన మాధ్యమాల కథనాలు అవాస్తవాలని నేను హైదరాబాదు వెళ్లికి వెళ్లానని తప్పనిసరిగా వెళ్ళవలసి వచ్చిందని అన్నారు నేను ఏ పార్టీలో చేరడం లేదని మీడియా ముఖ్యంగా తెలియజేశారు.

## ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం విజయవంతం



బద్వేల్ ప్రజా పాలన ప్రతినిధి: శ్రీ అవధూత కాశినాయన మండలము, లో బద్వేల్ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకుడు నల్లేరు విశ్వనాథ రెడ్డి గారు కోడిగుడ్లపాడు హైస్కూల్ నందు ఆడుదాం ఆంధ్ర క్రీడలను లాంచనంగా ప్రారంభించటం జరిగినది. ఈ కార్యక్రమములో కోడిగుడ్లపాడు సచివాలయం కన్వీనర్ గురు ప్రభాకర్ రెడ్డి గారు, హైస్కూల్ విద్యా కమిటీ చైర్మన్ గురు బ్రహ్మంగారు, పంచాయతీ వైయస్సార్సీపి ముఖ్య నాయకులు,మండల అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు, క్రీడాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

## వంగవీటి రంగాకు తెదేపా నేతల నివాళి



నరసాపురం, డిసెంబర్ 26 (ప్రజాపాలన ప్రతినిధి) :స్వర్గీయ వంగవీటి మోహనరంగా 35వ వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు వంగవీటి మోహనరంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పొత్తూరి రామరాజు మాట్లాడుతూ వంగవీటి మోహనరంగా కులాలకు అతీతంగా పేదల పక్షాన నిలిచారని బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మోహనరంగా అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కమిటీ కన్వీనర్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, పార్టీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు జక్కం శ్రీమన్నారాయణ కొల్లు పెద్దిరాజు, తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ, పొన్నమండ నాగేశ్వరరావు, మల్లాడి మూర్తి, కుంచె ఈశ్వరరావు, కోరాడ పాపారావు, బర్రె మురళి, జక్కం కాశి, భూపతి బాబ్జీ, చెల్లబోయిన వాసు, కోటిపల్లి ఆనందరావు, కోటిపల్లి గోపాలం, గునిశెట్టి రామకృష్ణ, ఆకుల భుజంగరావు పాల్గొన్నారు.

## అడ్వాన్సుడు సాఫ్ట్ వేర్ టూల్స్ ఫర్ ఇ- పబ్లిషింగ్" కోర్సు పై ప్రత్యక్ష విధానంలో ఒకరోజు శిక్షణ

విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి డిసెంబర్ 26. "అడ్వాన్సుడు సాఫ్ట్ వేర్ టూల్స్ ఫర్ ఇ- పబ్లిషింగ్" కోర్సు పై ప్రత్యక్ష విధానంలో ఒకరోజు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు సి.ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు ఒక ప్రకటనలో వెల్లడించారు. గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ లోని ప్రొ. బాలమోహనదాస్ సెమినార్ హాల్ లో ఈ శుక్రవారం (29. 12. 2023) ఉదయం 11. గంటల నుంచి ఈ శిక్షణను ఇవ్వనున్నట్లు చైర్మన్ పేర్కొన్నారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ,ఇంజనీరింగ్ కాలేజ్ డీన్ డా. ఈ.శ్రీనివాసరెడ్డి, పై అంశాల పై ప్రత్యేక శిక్షణ ఇస్తారని ఆయన తెలిపారు.ప్రచురణ(ప్రింట్ మీడియా ), ప్రసార (ఎలెక్ట్రానిక్/ డిజిటల్ మీడియా) రంగాల్లో ఆధునిక సాంకేతిక విధానాల పై వర్కింగ్ జర్నలిస్టులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యతను మీడియా అకాడమీ గుర్తించిందని కొమ్మినేని శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఇందులో భాగంగా మీడియా అకాడమీ సెప్టెంబర్ 23 వ తేదీ శనివారం ఆన్ లైన్ విధానం లో "మాధ్యమాల అవసరాలు – కృతిమ మేధ" అంశం పై ఆచార్య నాగార్జున యూనివర్సిటీ,ఇంజనీరింగ్ కాలేజీ డీన్ డా. ఈ.శ్రీనివాసరెడ్డి ద్వారా ప్రత్యేక ప్రసంగం ఇప్పించామని ఆయన గుర్తు చేశారు. దాని కి వర్కింగ్ జర్నలిస్టుల నుంచి మంచి స్పందన వచ్చిందని ఆయన తెలిపారు. దీనిపై ప్రత్యక శిక్షణా తరగతులు నిర్వహిం చాలని చాలా మంది వర్కింగ్ జర్నలిస్టులు, చిన్న పత్రికలు యాజమాన్యాలు కోరారన్నారు. ఇటువంటి ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్సు (కృత్రిమ మేధ) సాఫ్ట్ వేర్ టూల్స్ ద్వారా చిన్న పత్రికలు, హౌస్ జర్నల్స్, డిజిటల్ మీడియా సైట్లను ఖచ్చితత్వం తో సులువుగా నిర్వహించుకునే వీలుంది. ఇవన్నీ చిన్న పత్రికల నిర్వాహకులకు, డిజిటల్ మీడియా నిర్వాహకులకు నిర్వహణా వ్యయాన్ని, సమయాన్ని ఆదా చేస్తాయి. 28.12.2023 సాయంత్రం లోపున ముందుగా పేర్లను నమోదు చేసుకోవాలి. ప్రత్యక్ష శిక్షణ లో పాల్గొనాలనుకునే వర్కింగ్ జర్నలిస్టులు, చిన్న పత్రికల, డిజిటల్ యాజమాన్యాల ప్రతినిధులు తగు ఏర్పాట్లు చేయడానికి తమ పేర్లను, తాము పనిచేస్తోన్న సంస్థ పేరును 28.12.23 తేదీ లోపున వాట్స్ అప్ ద్వారా 9154104393 నెంబర్ కు నమోదు చేసుకోవాల్సిందిగా చైర్మన్ విజ్ఞప్తి చేశారు.

# గ్రామీణ ఆణిముత్యాలను దేశానికి అందిస్తాం: ఎమ్మెల్సీ గోవిందరెడ్డి

## ఆడుదాం.. ఆంధ్రా టోర్నీ ఇక నుంచి ప్రతి ఏటా నిర్వహిస్తాం



పోరుమామిళ్ల ప్రజాపాలన ప్రతినిధి:47 రోజులు, ఐదు దశల్లో క్రీడాపోటీల నిర్వహణ.. రాష్ట్రవ్యాప్తంగా 15,004 గ్రామ, వార్డు సచివాలయాల స్థాయి నుంచి పోటీలు మొదలు.. 1.22 కోట్ల మంది క్రీడాకారులు, వీక్షకుల రిజిస్ట్రేషన్లులిదేశంలోనే అతిపెద్ద మెగా టోర్నీ 'ఆడుదాం ఆంధ్ర' ను ప్రభుత్వ జూనియర్ కాలేజ్ మైదానంలో ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు.. ..అంతకుముందు క్రీడాకారులకు పంపిణీ చేయబోయే కిట్లను పంపిణీ చేశారు. ఈరోజు నుంచి జరిగే ఈ కార్యక్రమం మరో 47 రోజుల పాటు ఫిబ్రవరి 10వ తేదీ దాకా ఊరూరా పండుగ వాతావరణంలో జరుగుతుంది. ఇవి అందరూ పాల్గొనే ఒక గొప్ప పండుగగా చరిత్రలో నిలబ డిపోతు oదన్నారు ఆడుదాం.. ఆ oధ్రా కార్యక్రమం వెనుక మన ప్రభుత్వానికి రెండు ప్రధాన ఉద్దేశాలు ఉన్నాయని సీఎం జగన్ చెప్పారు.గ్రామస్థాయిలోని ఆణిముత్యాలను వెలికితీసి వారిని ప్రపంచానికి పరిచయం చేయడం ఒకటైతే.. వ్యాయామం, క్రీడల వల్ల అనారోగ్య సమస్యలు దూరమైపోతాయనేది రెండో ఉద్దేశమని సీఎం జగన్ చెప్పారు. ఈ రెండు ప్రధానమైన ఉద్దేశాలను అచీవ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని సీఎం వివరించారు.ఈ మధ్యకాలంలో క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల బీపీ కంట్రోల్‌లో ఉంచుకోగలుగుతామని, టైప్-2 డయాబెటీస్ నిరోధించడంలో క్రీడలు క్రియాశీలకంగా పని చేస్తాయని, వ్యాయామం ఎంతముఖ్యమో తెలియజేస్తున్నామని వివరించారు.విలేజ్ క్లినిక్స్, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ద్వారా గ్రామస్థాయిలో ప్రివెంటీవ్‌కేర్ మీద దేశం మొత్తం గర్వపడేలా మన రాష్ట్రంలో అడుగులు ఎడుతున్నాయని అన్నారు. ఇందులో భాగంగా వ్యాయామం ఎంత అవసరమో అనేది కూడా గ్రామ స్థాయిలోకి ఒక సందేశం తీసుకెళ్లే గొప్ప కార్యక్రమం ఇదని వివరించారు, బీపీ ఎక్కువైందంటే గుండెకు సంబంధించిన అనేక రోగాలు వస్తాయని, షుగర్ ఎక్కువైనా కిడ్నీకి, న్యూరాలజీకి సంబంధించి రకరకాల రోగాలు వస్తాయని, ఇటువంటివి అన్నీ కంట్రోల్‌లో ఉండాలంటే, రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలంటే కచ్చితంగా గ్రామస్థాయి నుంచి వ్యాయామం, క్రీడలు ఎంతో అవసరమని ప్రభుత్వం గట్టిగా భావిస్తుంది కాబట్టే గ్రామస్థాయి నుంచి ఈ కార్యక్రమానికి అడుగులు వేశామని వివరించారు

## ఘనంగా సిపిఐ 99వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు



పోరుమామిళ్ల ప్రజా పాలన ప్రతినిధి:కడప జిల్లా పోరుమామిళ్ల మండలం ఏ దిక్కుమొక్కులేని పేద కుటుంబా లకు ఎప్పుడు ఎర్ర జండా అండగా నిలుస్తుందని సీపీఐఏరియాసహాయ కార్యదర్శి పిడుగుమస్తాన్, మండల కార్యదర్శి రవికుమార్ లు పేర్కొన్నారు.కడపజిల్లాపోరుమామిళ్ళపట్టణంలో గాంధీబొమ్మసర్కిల్,తిరుపతి రెడ్డి కాలనీలో సీపీఐ 99వఆవిర్భావ దినోత్సవవేడుకలుఘనంగానిర్వహించారు.ఈసందర్భంగావారుమాట్లాడుతూ భారత దేశంలోమహా విప్లవం స్ఫూర్తితో కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆవిర్భవించిందన్నారు. పేద, బడుగు బలహీన వ్వర్గాలకోసంఅను నిత్యం పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అన్నారు.భారతదేశంలో 1925 డిసెంబర్ 26 న కాన్పూర్ లో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించింద న్నారు.98 సంవత్సరాలు పూర్తిచేసు కుని 99 వ సంవత్సరంలోఅడుగు పెడుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వ్యవస్థాపక దినోత్సవం వేడుకల్లో ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు.నాటి నుండి నేటి వరకుస్వాతంత్రఉద్యమంలో,కార్మికుని పని గంటల విధానంలో, వెట్టి చాకిరీ, దోపిడీ, తెలంగాణ సాయుధ పోరాటంలో, లాహోర్ కుట్ర కేసులో, శ్రామికులకోసం యూనియన్లుఏర్పాటుచేయడంలో,వేతనాలకోసం,సామాజిక భద్రత కోసం,పెన్షన్లకోసం, ఉద్యోగ భద్రత, విద్యార్థి ,మహిళ, సంఘాలు ఏర్పాటు కోసం , ధరలు తగ్గించడం కోసం,దీన్నేవాడిదేభూమి అన్ననినాదంతో లక్షలఎకరాలభూమి పంపిణీచేయడం,సమరశీలపోరాటా లు చేసి, కేసులు బనాయించుకుని , జైళ్లలోఎంతోమందికమ్యూనిస్టుపార్టీ నాయకులు శిక్షలు అనుభవించిన ప్రజల కోసం పనిచేసిన పార్టీ సిపిఐ అన్నారు.దేశంలో బీజేపీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి రావడం కులాలు మతాల మధ్య, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టడం , వాటినిప్రజల మీదనిలిచివేయడం,కమ్యూనిస్టులు దేశద్రోహులనితప్పుడుప్రచారంచేస్తున్న బీజేపీ ప్రభుత్వం గద్దె దించేందు కు ప్రజలందరూ సహకరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు కేశవ, ఫిరోజ్, శాఖ కార్యదర్శులు బెల్లం భాష, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, చెన్నయ్య, హసన్ వల్లి, సత్యనారా యణ, ఓబులేసు, విష్ణు, రవీంద్ర, వెంకటసుబ్బయ్య, ఇన్ సాబ్ నాయ కులు , సఫా, చాంద్ భాషా ,ఆటో నాయకులు,సుబ్బు,అన్వర్,నాయబ్,మహిళనాయకులుజ్యోతి,గురమ్మ, ఆదెమ్మ,. మహబూబ్ చాంద్,, కడియాల గురమ్మ,, బాలమ్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బ్రహ్మంగారిమఠంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను ప్రారంభించిన కడప ఎంపీ అవినాష్ రెడ్డి

### ఆడుదాం ఆంధ్ర లో పాల్గొన్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



బ్రహ్మంగారిమఠం ప్రజాపాలన ప్రతినిధి:బ్రహ్మంగారిమఠం మండలంలో నూతనంగా నిర్మించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను మంగళవారం కడప ఎంపీ అవినాష్ రెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, వ్యవసాయ సలహాదారుడు ఇరగం రెడ్డి తిరుపాల్ రెడ్డి వైఎస్ఆర్సిపి సమన్వయకర్త శెట్టిపల్లి నాగిరెడ్డి, ప్రారంభించారు, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి, ఆలయం మరియు కనుమ పోలేరమ్మ దేవాలయాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు, అనంతరం బ్రహ్మంగారిమఠం సోమిరెడ్డి పల్లె పంచాయతీ 1వ సచివాలయం పరిధిలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రఘురామి రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా రఘురామి రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ క్రీడాకారుల ప్రతిభ బయటకి తీసుకవచ్చేందుకే ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను నిర్వహిస్తుందని ఆడదాం ఆంధ్ర పోటీలలో పాల్గొంటున్న క్రీడాకారులందరూ సమన్వయం పాటించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రామ గోవిందరెడ్డి, ఎంపీపీ వీరనారాయణరెడ్డి, మండల అధ్యక్షుడు మేకల రత్నకుమార్ యాదవ్, సింగల్ విండో చైర్మన్ సుబ్బారెడ్డి, జే సి ఎస్ మండల కన్వీనర్ రాజనాయుడు, దేవాదయ శాఖ శంకర్ బాలాజీ ,మైదుకూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మన్యం శంకర్ రెడ్డి, పాలరామిరెడ్డి, సిద్ధారెడ్డి, సచివాలయ కన్వీనర్ జోగయ్య, తోట్లపల్లి సర్పంచ్ రాయపరెడ్డి లక్ష్మీదేవి, అడ్మినిస్ట్రేటివ్ మల్లికార్జునరావు, సచివాలయ సిబ్బంది ప్రభాకర్ నాగిశెట్టి సర్పంచ్ వాకమల్ల అనంతరెడ్డి, నరసింహారెడ్డి, సుభాష్ చంద్ర రెడ్డి, నాగిశెట్టిపల్లె పెద్ద ఓబుల్ రెడ్డి, జయరత్నం, పెంచలయ్య, దిరసవంచ సర్పంచ్ రాళ్లపాటి అమీర్ భాష, సర్పంచ్ చేన్న కృష్ణారెడ్డి, ఎంపీటీసీలు మరియు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాచాయపేట లో ఆడుదాం ఆంధ్ర : ఎంస్ఓ నాగరాజా, పిఎస్ నిఖిత





గోపవరం ప్రజా పాలన ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా గోపవరం మండలం రాచాయపేట లో మండల స్పెషల్ ఆఫీసర్ మర్రిపాటి నాగరాజా, పిఎస్ వెంకటసుబ్బయ్య, నిఖిత ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, ఈ ఆడుదాం ఆంధ్ర అనేది విద్యార్థులు మరియు నిరుద్యోగ విద్యార్థులు మరియు కొంత మంది యువత ఆరోగ్యం మరియు కొంతమంది యువత లో క్రీడా నైపుణ్యత వెలికి తీయడానికి ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్ణంచింది. ఈ కార్యక్రమం లో ఏ ఆటలో మెరుగైన నైపుణ్యత కనబర్చిన వారిని ఆయా సంబంధిత ఆటలలో డివిజన్ పరిధిలో, జిల్లా పరిధిలో, రాష్ట్ర పరిధిలో చివరికి జాతీయ స్థాయిలో ఆడించడానికి ప్రభుత్వ ప్రధాన ఉదేశ్యం అని స్పెషల్ ఆఫీసర్ నాగరాజా, పిఎస్ వెంకటసుబ్బయ్య, నిఖిత తెలియజేశారు, ఇలాగే అన్ని రకాల గేమ్స్ లో పాల్గొని మీ క్రీడా నైపుణ్యాన్ని వెలిబుచుకోవాలని వారు తెలిపారు, ఈ కార్యక్రమం లో లోకల్ నాయకులు,పిజికల్ డైరెక్టర్స్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్ ఫణి, ఏఈఓ ఓబయ్య, ప్లేయర్స్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అకాడమీ చైర్మన్ కొమ్మినేని సమక్షంలో ఉత్తీర్ణులకు ప్రొవిజనల్ సర్టిఫికేట్ లు, మార్కుల మెమోలు

**సి.ఆర్.మీడియ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు వెల్లడి**

విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి డిసెంబర్,26 : సి.ఆర్. మీడియ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన "డిప్లొమా ఇన్ జర్నలిజం" పరీక్షల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు శుక్రవారం (29.12.2023) ప్రొవిజనల్ సర్టిఫికేట్ లు, మార్కుల మెమోలు ఇవ్వనున్నట్లు సి.ఆర్. మీడియ అకాడమీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గుంటూరు లోని నాగార్జున యూనివర్సిటీ క్యాంపస్ లోని ప్రొ. బాలమోహనదాస్ సెమినార్ హాల్ లో ఉదయం 10.30 గంటలకు జరిగే ఈ కార్యక్రమం లో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ. రాజశేఖర్. పి. ముఖ్య అతిథిగా పాల్గొననున్నారని ఆ ప్రకటనలో ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి కోర్సు కోఆర్డినేటర్ ఎల్.వి. కృష్ణా రెడ్డి, నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంట్ డా. జి.అనిత, కంట్రోలర్ ఆఫ్ ఎక్సమినేషన్స్ నరసింహారెడ్డి, సి.ఆర్. మీడియ అకాడమీ సెక్రెటరి మామిడిపల్లి బాల గంగాధర తిలక్ తదితరులు పాల్గొంటారని చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు పేర్కొన్నారు .ఈ డిప్లొమా కోర్సులో ఉత్తీర్ణత సాధించిన అభర్ధులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సర్టిఫికెట్లను ఆ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ చేతుల మీదుగా పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి రంగా



నరసాపురం, డిసెంబర్ 26 (ప్రజాపాలన ప్రతినిధి) : బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహన రంగా అని నిరుపేదలకు, అణగారిన వర్గాల వారికి అండగా నిలిచి వారి తరపున పోరాడిన మహనీయుడు రంగా అని నరసాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ అన్నారు. వంగవీటి మోహన రంగా 35వ వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో, పట్టణంలోని మెయిన్ రోడ్డు సెంటర్లో రంగా విగ్రహానికి బొమ్మిడి నాయకర్ పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు ఆకన చంద్రశేఖర్, పార్టీ సీనియర్ నాయకులు జక్కం బాబ్జి, కొల్లాటి గోపీకృష్ణ, బందెల రవీంద్ర, గుబ్బల మార్రాజు, తోట నాని, బొమ్మిడి కృష్ణమూర్తి, పోలిశెట్టి సాంబ, సముద్రాల సత్యవాణి, తోట అరుణ, భారతి సురేష్, లక్కు బాబి, పెమ్మడి కిరణ్, వట్టిప్రోలు సతీష్, బెల్లంకొండ రాంబాబు, మాధం వాసు, ఇంటి మురళి, కొట్టు రామాంజనేయులు, బెల్లంకొండ ఎర్రియ్య నాయుడు, యడ్లపల్లి మహేష్, కాసాని అశోక్, పులి భుజంగరావు, బొక్కా చంటి, యాతం మహేష్, గ్రంధి నాని, నల్లి రాజేష్, గన్నాబత్తుల దుర్గాప్రసాద్, రావూరి చిరంజీవి, దేశినీడి గంగాధర్, దేవరపు బాబీ, దొంగ సత్యనారాయణ పలువురు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# 'ఆడుదాం.. ఆంధ్రా'

(మొదటిపేజీ తరువాయి)

.క్రికెట్‌కు సంబంధించి చెన్నై సూపర్ కింగ్స్, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ముందుకు వచ్చాయి. నియోజకవర్గ స్థాయి నుంచి వీళ్లంతా మనం ఆడేఆటను చూసేందుకు వస్తారు. ఆణిముత్యాలను వెతికి, వారికి మెరుగులు దిద్ది అంతర్జాతీయ, జాతీయ స్థాయిలోకి తీసుకెళ్లేందుకు ఈటీమ్స్ తోడుగా ఉంటారు.బ్యాడ్మింటన్‌కు సంబంధించి శ్రీకాంత్, పీవీ సింధు భాగస్వాములు అవుతున్నారు. శ్రీకాంత్, సింధులకు మన రాష్ట్రంలో ఒకరికి, మరొకరికి తిరుపతిలో ల్యాండ్ ఇచ్చాం. బ్యాడ్మింటన్ అకాడమీలు స్థాపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా వీరికి సహకరిస్తుంది. శ్రీకాంత్, సింధు మెంటార్లుగా వ్యవహరిస్తారు. ప్రతిభ కలిగిన మన పిల్లలకు వీరు తోడుగా నిలుస్తారు.వాలీబాల్‌కు సంబంధించి ప్రైమ్ వాలీబాల్, కబడ్డీకి సంబంధించి ప్రోకబడ్డీ ఆర్గనైజర్లు ముందుకు వచ్చారు. వీరంతా రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేస్తారు. టాలెంట్ హంట్‌లో భాగస్వాములు అవుతారు.మన నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర టోర్నీ ప్రతి సంవత్సరం జరుగుతుంది. గ్రామస్థాయి నుంచి మొదలై.. మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలు జరుగుతాయి. ఇక రాష్ట్ర వ్యాప్తంగా సచివాలయ స్థాయి నుంచి చూస్తే దాదాపుగా 34.19 లక్షల మంది క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. 88.66 లక్షల మంది ప్రేక్షకులుగా ఎంకరేజ్ చేయడానికి ముందుకువచ్చారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
బుధవారం 27, డిసెంబరు 2023

# స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందపు డొల్లతనం

విదేశీ వాణిజ్యం మీద ఏ విధమైన నియంత్రణా గనుక లేకపోతే దేశంలో నిరుద్యోగం పెరుగుతుందన్నది మూడవ ప్రపంచదేశాలు వలసలు గా ఉండిన కాలంలో చవిచూసిన అనుభవం. ఐనా ఇప్పుడు స్వేచ్ఛా వాణిజ్యం చాలా మంచిది అన్న అభిప్రాయం ఎక్కువగా వ్యక్తమవుతోంది. ఈ అభిప్రాయానికి బలం చేకూర్చేలా చాలా బూటకపు వాదనలను ముందుకు తెస్తున్నారు. నిజానికి ప్రపంచ వాణిజ్య సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వాణిజ్య నిబంధనలు ఈ తప్పుడు వాదనను ఆధారం చేసుకునే రూపొందాయి. తక్కిన దేశాలకంటే తమకు ఏ సరుకుల ఉత్పత్తిలో పైచేయి ఉండవచ్చునో అటువంటి సరుకుల ఉత్పత్తిలో ఆ దేశం ప్రత్యేక నైపుణ్యాన్ని సాధించాలి అన్నదే ఆ వాదనఎటువంటి నియంత్రణలూ లేని విధంగా ఒక దేశపు వాణిజ్యం ఇతర దేశాలతో సాగుతోందనుకుందాం. ఆ విధానం వలన ఆ దేశం రెండు రకాల సమస్యలను ఎదుర్కోవచ్చు. మొదటిది: విదే శీ మారకం చెల్లింపులో లోటు. దిగుమతులద్వారా పొందగలుగుతున్న విదేశీ మారకం కన్నా ఎగుమతులకోసం చెల్లించవలసినదే ఎక్కువగా ఉండడం వలన ఈ సమస్య వస్తుంది. రెండవది: దిగుమతులతో దేశీయ ఉత్పత్తులు పోటీ పడలేని స్థితి రావడం వలన దేశీయ ఉత్పత్తి స్థాపక సామర్థ్యం మేరకు జరగకుండా తగ్గిపోతుంది. దాని వలన దేశీయ వనరులు నిరుపయోగంగా ఉండిపోతాయి. ముఖ్యంగా నిరుద్యోగం పెరుగుతుంది. ఈ రెండు సమస్యలూ ఒకేమాదిరివి కావు. నిరుద్యోగం కేవలం దిగుమతులు ఎక్కువైపోయినందువలన మాత్రమే ఏర్పడదు. దిగుమతులకన్నా ఎగుమతులు ఎక్కువగా ఉన్నప్పుడు కూడా ఏర్పడవచ్చు. ఉదాహరణకు: మన దేశం వలసపాలనలో ఉన్న కాలంలో విదేశీ ఉత్పత్తులు మన స్వదేశీ పరిశ్రమలను వృత్తులను దెబ్బ తీశాయి. దాని కారణంగా చేతివృత్తిదారులు, నైపుణ్యం కల పనివారు భారీస్థాయిలో తమ ఉపాధి కోల్పోయారు. ఐతే ఆ కాలంలో దిగుమతులకన్నా మన దేశం చేసిన ఎగుమతులే ఎక్కువ. ( ఆ విధంగా ఏర్పడిన మిగులును బ్రిటిష్ పాలకులు స్వాహా చేశారు) ప్రస్తుతం నేను విదేశీ మారక ద్రవ్యం చెల్లింపుల్లో లోటు గురించి చర్చించబోవడం లేదు. ప్రధానంగా నిరుద్యోగ సమస్య గురించి, స్వేచ్ఛా వాణిజ్యంతో దానికి ఉన్న సంబంధం గురించి చర్చిస్తాను. విదేశీ వాణిజ్యం మీద ఏ విధమైన నియంత్రణా గనుక లేకపోతే దేశంలో నిరుద్యోగం పెరుగుతుందన్నది మూడవ ప్రపంచదేశాలు వలసలు గా ఉండిన కాలంలో చవిచూసిన అనుభవం. ఐనా ఇప్పుడు స్వేచ్ఛా వాణిజ్యం చాలా మంచిది అన్న అభిప్రాయం ఎక్కువగా వ్యక్తం ఔతోంది. ఈ అభిప్రాయానికి బలం చేకూర్చేలా చాలా బూటకపు వాదనను ముందుకు తెస్తున్నారు. నిజానికి ప్రపంచ వాణిజ్య సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వాణిజ్య నిబంధనలు ఈ తప్పుడు వాదనను ఆధారం చేసుకునే రూపొందాయి. తక్కిన దేశాలకంటే తమకు ఏ సరుకుల ఉత్పత్తిలో పైచేయి ఉండవచ్చునో అటువంటి సరుకుల ఉత్పత్తిలో ఆ దేశం ప్రత్యేక నైపుణ్యాన్ని సాధించాలి అన్నదే ఆ వాదన. ప్రతీ దేశమూ తాను ఏ సరుకును బాగా ఉత్పత్తి చేయగలదో దానిమీదే కేంద్రీకరిస్తే అప్పుడు ప్రపంచం మొత్తంగా చూసుకున్నప్పుడు ఎక్కువ సరుకులు ఉత్పత్తి అవుతాయి, ప్రతీ దేశమూ ఆ క్రమంలో ఎక్కువ ప్రయోజనాన్ని పొందుతుంది.ఇదే స్వేచ్ఛామార్కెట్ వాదన సారాంశం. ఇంతకు మించి వేరే ఇతర వాదనలు దానివద్ద ఏమీ లేవు. ఇది పూర్తిగా చెత్త. ప్రతీ దేశమూ పూర్తి స్థాయిలో అందరికీ ఉపాధి కల్పిస్తున్నది అని, అందుచేత ప్రపంచం మొత్తం మీద పూర్తి స్థాయిలో ఉపాధికల్పన జరిగిందని ఈ వాదన ఊహిస్తుంది. అటువంటప్పుడు అంతకు ముందు చేసే పనులకు బదులుగా స్వేచ్ఛా వాణిజ్యం వచ్చాక వాళ్ళను ఇతర పనులకు మరలించడమే జరుగుతుంది తప్ప నిరుద్యోగం తలెత్తే సమస్యే ఉత్పన్నం కాదు అన్నది దాని తాత్పర్యం. ఈ వాదన ప్రాతిపదికకు వాస్తవంలో గాని, సిద్ధాంతరీత్యా గాని ఎటువంటి ఆధారమూ లేదు. 1930 దశకంలోనే మైరేల్ కాలెక్కీ, జాన్‌మేనార్డ్ కీన్స్ ఈ స్వేచ్ఛావాణిజ్య సిద్ధాంతపు డొల్లతనాన్ని సైద్ధాంతికంగా ఎండగట్టారు. నిజానికి అంతకు 75 సంవత్సరాలకు మునుపే మార్క్స్ అటువంటి స్థితి వస్తుందని అంచనాకు వచ్చాడు. స్వేచ్ఛావాణిజ్యం ఒక దేశానికి ఎటువంటి హాని కలిగిస్తుందో ముందే స్పష్టంగా తేలిపోయింది. దీనిని తేలికగా వివరించడానికి ఒక ఉదాహరణను తీసుకుందాం. మొత్తం ప్రపంచం ఉత్పత్తి సామర్థ్యం 100 యూనిట్లు అనుకుందాం. ప్రపంచ మార్కెట్ మొత్తం డిమాండ్ 80 యూనిట్లు అనుకుంటే అప్పుడు మొత్తం ప్రపంచ ఉత్పత్తిలో 20 యూనిట్లు చెల్లకుండా మిగిలిపోతాయి. పెట్టుబడిదారీ వ్యవస్థలో డిమాండ్ ను బట్టే ఉత్పత్తి జరుగుతుంది గనుక 20 యూనిట్ల ఉత్పత్తి సామర్థ్యం మేరకు పని జరగకుండా ఆగిపోతుంది. అలా మిగిలిపోయిన వనరులు ఆ యా దేశాలలో ఉండిపోతాయి. ఇక్కడ ఒక ప్రశ్న రావచ్చు. నిరుద్యోగాన్ని పెంచే పెట్టుబడిదారీ విధానంతో విసుగెత్తిపోతే కార్మికులు సోషలిజంవైపు మొగ్గు చూపుతారు కనుక పెట్టుబడిదారీ ప్రభుత్వమే జోక్యం కల్పించుకుని మార్కెట్ లో జోక్యం కల్పించు కుని డిమాండ్ పెరిగేలా, తద్వారా కార్మికులందరికీ ఉపాధి లభించేలా చూడాలని కీన్స్ సూచించాడు. ఒక దేశంలో ఆ విధంగా చేయగలిగేటప్పుడు యావత్తు ప్రపంచ స్థాయిలోనే అటువంటి ప్రయత్నం చేసి పూర్తి 100 యూనిట్ల ఉత్పత్తి మేరకు డిమాండ్ ను పెంచి తద్వారా పూర్తిస్థాయి ఉపాధికల్పన జరిగేట్టు చూడవచ్చుకదా ? అప్పుడ ఏ దేశంలోనూ ఉత్పత్తి వనరులు మిగిలిపోవు కదా ? ఈ ప్రశ్నకు ఒకే ఒక, సూటి అయిన సమాధానం ఉంది. ఆ విధంగా జరగాలంటే ప్రపంచం మొత్తం ఒక రాజ్యంగా ఉండాలి. ప్రపంచం మొత్తం మీద ఒక ప్రభుత్వం ఉండాలి. పెట్టుబడిదారీ వ్యవస్థ ఉండగా అటువంటిది జరగదు. అటువంటప్పుడు ఏ యే దేశాలలో ఉత్పత్తి సామర్థ్యం పూర్తిగా వినియోగంలోకి రాకుండా ఉండిపోతుందో, ఆ యా దేశాల ప్రభుత్వాలు తమ మార్కెట్ డిమాండ్ ను పెంచడానికి, తద్వారా ఎక్కువగా ఉపాధి కల్పించడానికి పూనుకోవచ్చు. ఐతే స్వేచ్ఛావాణిజ్యం అమలులో ఉన్నందువలన, మార్కెట్ లో పెరిగిన డిమాండ్ ను కేవలం దేశీయంగా ఉత్పత్తి అయే సరుకులే అందుకుంటాయని చెప్పలేం. విదేశీ సరుకుల దిగుమతులు పెరిగి ఆ డిమాండ్‌ను తామే అందుకోవచ్చు. దానివలన ఆ దేశానికి దిగుమతులు పెరిగి వాణిజ్య లోటు భారం పెరుగుతుందే తప్ప తన ఉత్పత్తి సామర్థ్యం పెరగడం మాత్రం జరగదు. ఆ దేశాలు గనుక స్వేచ్ఛా వాణిజ్యం పరిధిలోకి లేకుండా ఉండివుంటే విచ్చలవిడి దిగుమతులను నిరోధించి దేశీయ సరుకుల డిమాండ్ ను, తద్వారా ఉపాధి అవకాశాలను పెంచుకోవచ్చు. కాని, ఇప్పుడు స్వేచ్ఛావాణిజ్యం ఆ దేశాలను కట్టిపడేసింది.


**సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు**
**editor. prajapalana@gmail.com**
**మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన**
**దినపత్రికలో ప్రచురించబడును**

# పేదల ఆరాధ్యదైవం కామ్రేడ్ కేవల్ కిషన్ ముదిరాజ్ - సామాజిక సేవ!

సమాజంలో భక్తులు వారికోరికలు నెరవేరేందుకు విభిన్నరకాల దేవుళ్లకు పూజలు,పునస్కారాలు చేయడం,ప్రధాన ఆలయాలు కలిగినచోట సంవత్సరంలో ఒకసారి ఒక ప్రత్యేకరోజున జాతరను నిర్వహించడం అనేది సర్వసాధారణం. మనుషులను సైతం దేవుళ్ళగా కొలవడమనేది చరిత్రలో కొన్నిశతాబ్దాల క్రితం జరిగిన విరోచిత పోరాటపటిమ స్పూర్తిగా నిలిచిన "సమ్మక్క సారక్క" ల విగ్రహ ప్రతిష్టాపన,జాతరను ప్రతి రెండుసంవత్సరాలకు ఒకసారి మేడారంలో చూడవచ్చు.తెలంగాణ ప్రత్యేకరాష్ట్రంగా ఆవిర్భవించిన తరువాత మేడారంజాతరకు ఎలాంటి ప్రాధాన్యత సంతరించుకున్నదో యావత్తు సమాజానికి తెలిసిన విషయమే.కానీ ప్రస్తుతసమాజంలో 20వ శతాబ్దానికి చెందిన ఒకవ్యక్తిని దేవుడుగా కొలుస్తూ,డిసెంబర్ 26న ఆయున వర్ధంతిని పురస్కరించుకుని ప్రతి ఏటా జాతర జరుపుకోవడం అనేది నవీనచరిత్రలో మొదటిదని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు.మెదక్ జిల్లాలోగల చిన్నశంకరంపేట మండలంలో,తురకల మందాపూర్ గ్రామంలో ముదిరాజుకులానికి చెందిన కేవల్ నారాయణ,మున్నాభాయ్ దంపతులకు 7 మే 1922న కేవల్ కిషన్ ముదిరాజ్ జన్మించారు.అప్పటికే వీరి కుటుంబం విద్య,ఆర్థిక రంగాలలో అగ్రగామిగా ఉండేది.భూస్వామి కుటుంబానికి చెందిన ముదిరాజ్ ముద్దుబిడ్డ కేవల్ కిషన్ ముదిరాజ్ తన ఉన్నత విద్యాభ్యాసాన్ని మెదక్ లో పూర్తిచేసి,పైచదువుల నిమిత్తం బి.ఏ చేయడానికి హైదరాబాద్ వచ్చి,కాలేజీలో చేరి పూర్తిచేయడమే కాకుండా,టాపర్ గా నిలవడం అనేది ఆయనజ్ఞానం ఎలాంటిదో తెలియపరుస్తుంది.అదేక్రమంలో విద్యార్థిదశలోనే కమ్యూనిస్ట్ ఉద్యమకారులతో పెంచుకున్న పరిచయాలు తనమార్గాన్ని ప్రజాఉద్యమాలవైపు మల్లడానికి దోహదపడ్డాయని చెప్పవచ్చు.ఆ సమయంలో మెదక్ జిల్లా ప్రాంతంలో పేద,బడుగు,బలహీన వర్గాల ప్రజలపై జమీందార్ల ఆగడాలకు అడ్డూ లేకుండా ఉన్నసమయంలో ఆ ప్రజలను చైతన్యపరుస్తూ,ఒక్కటిగా సంఘటితం చేస్తూ,తమ హక్కులసాధనకై ప్రజాపోరాటాలు చేయడానికి బీజం వేశారనడంలో ఎలాంటి అనుమానం అక్కరలేదు.అదేక్రమంలో ప్రజాబలంతో నిజాం సర్కార్ ను గడగడలాడిస్తూ,భూపోరాటంలో భాగంగా "దున్నేవాడికే భూమి" అంటూ ముందుగా తనభూమిని పేదలకు పంచి, భూస్వాములపై పోరాటాలుచేసి,ఆ భూములను లాక్కుని కులమతాలకు అతీతంగా పేదప్రజలకు పంచి వారిపాలిట కంటికి కనిపించే ఆరాధ్యదైవంగా మారాడనడంలో ఏలాంటి ఆశ్చర్యం అక్కర్లేదు.1947లో భారతదేశానికి స్వాతంత్రం వచ్చాకసైతం తనపంథాన అలాగే కొనసాగిస్తూ,అవసరానికనుగుణంగా కాంగ్రెస్ పార్టీపై పోరాడుతూ,కమ్యూనిస్టుపార్టీ నిర్మాణంలో కీలకంగా చురుకైనపాత్ర పోషించిన ఘనత కామ్రేడ్ కేవల్ కిషన్ ముదిరాజ్ కు దక్కిందనడంలో ఎలాంటి అవాస్తవం లేదు.స్వాతంత్రంవచ్చిన దశాబ్దం తర్వాత వాళ్ళ అమ్మ కేవల్ మున్నాభాయ్ 1957 నుండి 1972 వరకు అంటే మూడుపర్యాయాలు మెదక్ మున్సిపల్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టి,నగరాభివృద్ధిలో తనదైన శైలిలో పాటుపడుతూ,పేదప్రజలను తమ కుటుంబసభ్యులుగా చూసుకుంటూ వారి అభ్యున్నతికి వీరి కుటుంబమంతా వెన్నుదన్నుగా ఉండటం కేవలం వీరి కుటుంబానికే చెందిందని చెప్పవచ్చు.కేవల్ కిషన్ ముదిరాజ్,ఆనందిదేవిని వివాహం చేసుకున్న తర్వాత,తనఅర్ధాంగి సైతం భర్త అడుగుజాడల్లో నడుస్తూ,ఎప్పటికప్పుడు ప్రోత్సహిస్తూ పేద, పీడిత ప్రజల విముక్తికోసం చేసే పోరాటంలో భాగం పంచుకున్నారు.1948 సెప్టెంబర్ 17న "ఆపరేషన్ విజయ్" ద్వారా స్వతంత్ర సంస్థానంగా ఉన్న నిజాం భూభాగాన్ని (తెలంగాణ ప్రాంతం) భారతదేశంలో విలీనం చేసుకున్నతర్వాత,దేశంలో మొట్టమొదటగా 1950లో జరిగిన సాధారణఎన్నికలలో ఆనందిదేవి మెదక్ ఎమ్మెల్యేగా పోటీచేసి గెలుపొంది 1950 నుండి 1962 వరకు మూడు పర్యాయాలు ప్రజలకు తనసేవలు అందించి,ఆంధ్రప్రాంతంలో గల ఉక్కుపరిశ్రమను కాపాడుటకు కమ్యూనిస్టుపార్టీ తీసుకున్న నిర్ణయంలో భాగంగా "విశాఖఉక్కు - ఆంధ్రులహక్కు" అనే నినాదంతో తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా ఘనత ఆమెకే దక్కుతుంది.రాజీనామా చేసినతర్వాత తనభర్త అడుగుజాడల్లో నడుస్తూ ప్రజలకు ఎంతో భరోసానిచ్చారనడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు. తాను ఒక్కరుమాత్రమే కాకుండా తన కుటుంబాన్ని,ఆస్తినిసైతం పేదలకు త్యాగంచేయడం లాంటి సంఘటనలు చరిత్రలో అరుదుగా ఉంటాయి. అందులో ముద్దుబిడ్డ ఇంత ఘనకీర్తి సాధించడం అనేది జాతిఅదృష్టంగా భావించక తప్పనిపరిస్థితి. పేదలకు భూములు పంచిపెట్టడమే కాకుండా అనేక పోరాటాలుచేయడం,అందులోభాగంగా గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలను చైతన్యంచేస్తూ,అప్పటి పాలకులకు శత్రువుగా మారిన కామ్రేడ్ కేవల్ కిషన్ ముదిరాజ్ 1960 డిసెంబర్ 26న మాసాయిపేటలో కార్యకర్తల సమావేశం నిర్వహించిన తనసహచరుడు లక్ష్మయ్యతో కలిసి బైక్ పై మెదక్ వస్తుండగా,మెదక్ చేగుంట ప్రధానరహదారి పొలంపల్లి చౌరస్తాలో లారీతో ఢీకొట్టి హత్యచేయించారని ప్రజలు నమ్ముతూ ఉంటారు. ఆయన కమ్యూనిస్టుగా దేవుడిని నమ్మేవారో లేదోకానీ ఇక్కడిప్రజలు మాత్రం ప్రమాదానికిగురై తుదిశ్వాస విడిచిన పొలంపల్లి చౌరస్తాలో గుడినిర్మించి ఆయన ప్రతిమకు ప్రతియేటా వర్ధంతిరోజున పూజలుచేయుడం,ఎద్దుల బండ్లతో చుట్టూతిప్పుతూ ప్రత్యేక ఆకర్షణగా నిలవడం,విభిన్నకులాలకు చెందిన ప్రజలు వారి చంటిపిల్లలకు తలనీలాలుతీసి కిషన్,కిషనమ్మ అనేపేర్లను నామకరణం చేయడం చూస్తుంటే,ప్రజల్లో ఆయనమీద గల ప్రేమ ఎలాంటిదో తెలియకనే తెలుస్తుంది. అలాగే దొరలు,జమిందారుల ఆగడాలను ఎదుర్కొని నిజాంనవాబుల పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించిన ఆయునచరిత్రను ఉద్యమపాటలుగా,జానపద పాటలుగా మలిచి అక్కడిప్రజలు పాడడం ఆయనయొక్క గొప్పతనాన్ని చాటిచెబుతుందనడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు.కమ్యూనిస్టుపార్టీ సిపిఎం, సిపిఐ లుగా అవతరించినప్పటికీ వారు కేవల్ కిషన్ ముదిరాజ్ ను ఆదర్శంగా తీసుకోవడం,సంగారెడ్డిలో నిర్మించిన పార్టీకార్యాలయానికి "కేవల్ కిషన్ భవన్"గా నామకరణంచేసి గౌరవించడం అనేది ఆయనయొక్క ఆదర్శవంతమైన,త్యాగపూరిత జీవితానికి నిదర్శనంగా భావించక తప్పనిపరిస్థితి. ఇక్కడ ఆశ్చర్యకరమైన విషయం ఏమిటిఅంటే ఒక మహావ్యక్తి చనిపోతే గోరిలు,సమాధులు అట్టహాసంగా నిర్మిస్తారు.కానీ ఒకగుడి నిర్మించడం అంటే ఎలాంటి వ్యక్తిత్వం గలవారో వేరేచెప్పనక్కరలేదు.కానీ మనరాష్ట్రంలో 55లక్షలపైగా జనాభాకలిగిన ముదిరాజులపై వివక్షత కొనసాగుతూనే ఉందనడంలో ఎలాంటి అబద్ధంలేదు.చరిత్రలో రాజ్యాలను ఏలిన చరిత్ర ముదిరాజులకున్నది. అదిగాక దేశానికి స్వాతంత్రానికి పూర్వం,ఆతర్వాత కేవలం కులంగురించి కాకుండా యావత్ జాతికోసం పాటుపడిన త్యాగమూర్తులు ఎందరో ఉన్నారు.అదీగాక పోరాటంలో ముందుండి నాయకత్వం వహించిన ముదిరాజులు ఎందరో ఉన్నారు.కానీ పాలకులు వారిచరిత్రను లభించకపోగా,కావాలని కనుమరుగుచేశారనే అనుమానాలు నేటిసమాజంలో ముదిరాజులు కలిగిఉన్నారు.సంఘాలకు మూలపురుషుడు కొరివి కృష్ణస్వామి ముదిరాజ్,తొలిదశ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించి, అమరులకై అమరవీరులస్థూపానికి శంకుస్థాపనచేసిన నెల్లి లక్ష్మీనారాయణ ముదిరాజ్,మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలిఅమరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ ల చరిత్ర ఎక్కడున్నది? వీరు పోరాడింది యావత్తు సమాజంకోసం,బడుగు బలహీన వర్గాల,పీడితవర్గాల కోసం కాదా ? అయిన కూడా భవిష్యత్ తరాలకు వీరిచరిత్రను ఎందుకు అందించడంలేదు? వీటన్నింటిని యావత్ ముదిరాజ్ జాతిగ్రహిస్తూ,సరైన అవకాశంకోసం ఎదురుచూస్తున్నారనడంలో ఎలాంటి సందేహం అక్కరలేదు.గతంలో ఏం జరిగిందో !అనవసరం.దానిని అటుంచి కమ్యూనిస్టుల మద్దతుతో అధికారం చేపట్టిన ప్రస్తుత కాంగ్రెస్ పాలకులు వారిపై దృష్టికేంద్రీకరించాల్సిన అవసరం ఎంతైనాఉన్నది.తక్షణమే కేవల్ కిషన్ గుడిసమీపంలో తయారవుతున్న పార్కుకు ఆయున పేరుపెట్టి గౌరవించాల్సిన ఆవశ్యకత ఎంతైనాఉన్నది.అలాగే కేవల్ కిషన్ ముదిరాజ్ యొక్క జయంతి,వర్ధంతి వేడుకలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలి,హైదరాబాదులోని ట్యాంక్ బండ్ వద్ద మరియు నగరంలోని ప్రధానకూడలిలో కేవల్ కిషన్ ముదిరాజ్ యొక్క విగ్రహాల ప్రతిష్టాపన జరగాలి,తెలంగాణఉద్యమ చరిత్రలో భాగంగా,విద్యార్థులకు ఆయన జీవితచరిత్రను పాఠ్యాంశంగా పొందుపర్చాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.ఏదిఏమైనా ప్రభుత్వం వీటిపట్ల సానుకూలంగా వ్యవహరిస్తూ అడుగులువేయాలని ఆశిద్దాం.

**డా.పోలం సైదులు ముదిరాజ్,**

# కనీవినీ ఎరుగని రీతిలో ఎంపీల సస్పెన్షన్.. ఇది ప్రజాస్వామ్యమా? నియంతృత్వమా?




ప్రపంచంలో అన్ని దేశాల కంటే దృఢమైన రాజ్యాంగం మనది. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా కూడా భారత్‌కు గుర్తింపు ఉన్నది. అలాంటి ఈ దేశంలో కనీవినీ ఎరుగని రీతిలో జరిగిన ఎంపీల సస్పెన్షన్ దేశవ్యాప్తంగా చర్చనీయాంశమవుతున్నది. ప్రజల గొంతుకలుగా ఉన్నటువంటి పార్లమెంట్ సభ్యులను చట్టసభల నుంచి బయటకు వంపించడం ప్రజలను విస్మయానికి గురిచేస్తున్నది.ఒకరు కాదు.. ఇద్దరు కాదు.. ఏకంగా 146 మంది లోక్‌సభ, రాజ్యసభ సభ్యులను సస్పెండ్ చేయడం కేంద్రంలోని బీజేపీ సర్కారు తీరును ప్రస్ఫుటం చేస్తున్నది. 75 ఏండ్ల స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్న ఈ గడ్డపై కోట్లాది మందికి ప్రతినిధులైన 146 మంది ఎంపీలను ఒకే సెషన్‌లో సభా కార్యకలాపాల నుంచి బహిష్కరించడం ఇదే తొలిసారి. గతంలో ఇందిరాగాంధీ హత్య సమయంలో భారీగా ఎంపీలను సస్పెండ్ చేశారు. అయితే ఇప్పుడు అంతకు రెట్టింపు మందిని ఒక సెషన్‌లోనే సస్పెండ్ చేయడం విడ్డూరంగా మారింది. ప్రజాస్వామ్య దేశమంటే ఇదేనా? అన్న ప్రశ్నలు నేటి తరం యువతలో మెదులుతున్నాయి. ప్రశ్నించడానికి, ప్రజల సమస్యలను ప్రస్తావించడానికి ఎన్నికల్లో ఓటేసి గెలిపించిన ప్రజా ప్రతినిధులను అధికార కేంద్ర ప్రభుత్వ సూచనలతో ఇలా చేయడం సహేతుకమైనది కాదు. ఇది నిజంగా ప్రజాస్వామ్య విలువలకు, ప్రజాస్వామ్య దేశానికి కళంకమే. తాజాగా కేంద్ర ప్రభుత్వంలోని గణాంక శాఖ వెలువరించిన లెక్కల ప్రకారం భారతదేశ జనాభా 144 కోట్లు. చైనాను దాటుకొని ప్రపంచంలోనే అత్యధిక జనాభాను కలిగిన మన దేశంలో 543 మంది లోక్‌సభ సభ్యులున్నారు. వీరంతా ప్రత్యక్ష ఎన్నికల్లో నేరుగా ప్రజల ఓట్లతో ఎన్నికైనవారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో దేశ సార్వభౌమత్వాన్ని రక్షించడం, ప్రజల తరఫున గళం వినిపించడం ఎంపీల ప్రధాన విధి. ఒక్కో ఎంపీ తాజా జనాభా లెక్కలను అనుసరించి దాదాపుగా 25 లక్షల మంది ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. రాజ్యసభలో మొత్తం 250 మంది సభ్యులుండగా ఇందులో 12 మంది మాత్రమే రాష్ట్రపతి ద్వారా వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు ఎంపికవుతారు. మిగిలిన 238 మంది పెద్దల సభలకు ఎన్నికల సంఘం విధివిధానాల ద్వారా వచ్చేవారే. వీరు కూడా దేశ ప్రజలందరికీ ప్రాతినిధ్యం వహిస్తూ దేశానికి అవసరమైన చట్టాల రూపకల్పనలో పాలుపంచుకుంటారు. సలహాలు, సూచనలు అందిస్తారు. ప్రజల సమస్యలను లేవనెత్తే పార్లమెంట్ సభ్యులను ఒక కలం పోటుతో సమావేశాల నుంచి బయటకు పంపడం అన్నది నిజంగా హేయమైనది. ఈ ప్రక్రియ ప్రజాస్వామ్యానికే కాకుండా దేశ ప్రజలకు అవమానకరం. ఈ నెల 14న 14 మంది ఎంపీలతో మొదలైన బహిష్కరణ పర్వం 18న 78 మందితో సస్పెన్షన్ వేటు కొనసాగింది. మరుసటి రోజు మరో 49 మంది గొంతు నొక్కగా ఈ సంఖ్య 141కు చేరింది. ఈనెల 20న ఇద్దరు, పార్లమెంట్ సమావేశాల చివరి రోజు మరో ముగ్గురు ఎంపీలను సస్పెండ్ చేయడంతో ఈ సంఖ్య 146కు చేరుకున్నది. సరిగ్గా 22 ఏండ్ల కిందట 2001, డిసెంబర్ 13న భారత పార్లమెంట్‌పై ఉగ్రమూకల దాడిలో 9 మంది అసువులు బాశారు. ఈ ఘటన యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. యూపీఏ సర్కారు భద్రతా వైఫల్యాలను ఎత్తిచూపింది. సీన్ కట్ చేస్తే అదే డిసెంబర్ 13న మరోసారి పార్లమెంట్‌లో భద్రతా వైఫల్యం జరిగింది. ఈసారి ఏకంగా లోక్‌సభలోకి ఇద్దరు వ్యక్తులు నేరుగా ప్రవేశించి అలజడి సృష్టించడం కలకలం రేపింది. అందులోనూ డిసెంబర్ 13నే ఈ ఘటన జరగడంతో 144 కోట్ల మంది ప్రజల్లో అనేక అనుమానాలు ఉత్పన్నమవుతున్నాయి. భద్రతా వైఫల్యంపై యావత్ దేశం మోదీ సర్కారు తీరును ఎండగడుతున్న సందర్భంలో బాధ్యతాయుతమైన కేంద్ర ప్రభుత్వాన్ని ప్రతిపక్ష పార్టీలు నిలదీయడం ప్రతిపక్షాలుగా వారి కనీస బాధ్యత. కేంద్రమే స్వయంగా కల్పించుకొని ఈ వ్యవహారంపై నోరు విప్పి నిష్పక్షపాతంగా ప్రకటన చేస్తే అంతా చల్లబడేది. అందుకు విరుద్ధంగా ఏన్డీయే సర్కారు వ్యవహరించడం ద్వారా ప్రతిపక్ష పార్టీలన్నీ కలిసి పార్లమెంట్ ఉభయ సభల్లో శాంతియుతమైన నిరసనలను తలపెట్టడం ఏ మాత్రమూ తప్పుకాదు. ప్రధాని మోదీ మీడియా ముందుకు రారు. కనీసం మీడియా సమావేశాలను నిర్వహించరు. నేరుగా ప్రజలతో మాట్లాడరు. కలిసేది అంతకంటే లేదు. ఒకవేళ ఆయన మాట్లాడాల్సి వస్తే 'మన్ కీ బాత్'లో ప్రసంగిస్తారు. అంతే తప్ప ప్రజల సాధక బాధకాలను స్వయంగా చూసిన దాఖలాలు లేవు. దేశంలోని సమస్యలు, ప్రశ్నలకు కేంద్ర సర్కారు నుంచి సమాధానాలను ఆశించడం గగనమైపోయిం ది. గత్యంతరమే లేని ఈ క్లిష్ట సమయంలో పార్లమెంట్ సభ్యు లు గొంతెత్తిన పాపానికి వారిని బయటకు పంపడం అంటే ప్రజాస్వామ్య గొంతును నొక్కడమే. పార్లమెంట్ సాక్షిగా మనం రాసుకున్న రాజ్యాంగ విలువలను పాతిపెట్టడమే అవుతుంది. పార్లమెంట్ సమావేశాల నుంచి సస్పెన్షన్‌కు గురైన ఎంపీలంతా నిరసనకు దిగి పెద్దఎత్తున కేంద్ర ప్రభుత్వ తీరును ఎండగట్టారు. నిరంకుశంగా వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వ తీరును వారు ప్రశ్నించారు. అందులో భాగంగానే ఉప రాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్‌ను అనుకరిస్తూ తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ ఎంపీ నిరసనను వ్యక్తం చేశారు. మాక్ పార్లమెంట్ మాదిరిగానే సభ్యులంతా కలిసి వినూత్నంగా చేసిన ఈ నిరసనకు ఉప రాష్ట్రపతి నొచ్చుకోవడం ఇప్పుడొక పెద్ద సమస్యగా మారింది. ఇదిప్పుడు జాతి సమస్యగా, దేశం ఎదుర్కొంటున్న భారీ సవాల్‌గా కేంద్రంలోని పెద్దలంతా చిత్రీకరిస్తున్నారు. రాజ్యాంగం ప్రకారం నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి ఉంటుంది.

# రానున్నది తెదేపా- జనసేన ప్రభుత్వం



భీమవరం, డిసెంబర్ 26 (ప్రజాపాలన ప్రతినిధి) : నియోజవర్గ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో భీమవరం పట్టణం శ్రీరాంపురం 33 వ వార్డులో మంగళవారం బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పశ్చిమగోదావరి జిల్లా టిడిపి అధ్యక్షురాలు, భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతా రామలక్ష్మీ మాట్లాడుతూ గత చంద్రబాబు ప్రభుత్వ హయాంలో మారుమూల గ్రామాలకు సిమెంట్ రోడ్లు, విద్యుత్, మంచినీటి సరఫరా, నిర్మాణపు పనులు జరిగాయని ప్రస్తుత వైసిపి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి నిలిచి రాష్ట్రం అప్పుల పాలయిందని విమర్శించారు. చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యమని రానున్నది తెలుగుదేశం, జనసేన పార్టీల ప్రభుత్వమని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ బొక్కా శ్రీనివాస్, వార్డ్ ఇంచార్జ్ పెనుమత్స శ్రీధర్, మండల ఐటీడీపీ అధ్యక్షుడు బొడ్డుమోహన్, నియోజకవర్గ ఐటీడీపీ ఇన్చార్జి మరపట్ల శ్యాంబాబు, కార్యాలయ కార్యదర్శి ఉప్పులూరి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో తెదేపా భవిష్యత్తు గ్యారంటీ



నరసాపురం డిసెంబర్ 26 (ప్రజాపాలన ప్రతినిధి) తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాబు ష్యూరిటి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని మంగళవారం పట్టణంలోని16,19, 20 బూత్ ల పరిధిలో నిర్వహించారు. నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి పొత్తూరి రామరాజు ఆదేశాల మేరకు మాజీ కౌన్సిలర్ తిరుమాని శశిదేవి నిర్వహించిన ఈకార్యక్రమం లో పొత్తూరి రామరాజు పార్టీ నాయకులతో కలిసి పాల్గొని వార్డులలోని ఇంటింటికి వెళ్లి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలోని పథకాలను ప్రజలకు వివరించారు. భవిష్యత్తుకు గ్యారంటీ బాండ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కమిటీ కన్వీనర్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, పార్టీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు జక్కం శ్రీమన్నారాయణ, కొల్లు పెద్దిరాజు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పొన్నాల నాగ బాబు, నాయకులు పొన్నమండ నాగేశ్వరావు, బూత్ కన్వీనర్లు కొప్పాడి సత్యన్నారాయణ, తిరుమాని రాజు, భూపతి బాబ్జీ, నాగిడి రాంబాబు, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్వాడీలపై ప్రభుత్వం మొండి వైఖరి వీడాలి



భీమవరం, డిసెంబర్ 26 (ప్రజాపాలన ప్రతినిధి) : పట్టణంలో అంగన్వాడి ఉద్యోగులు నిర్వహిస్తున్న సమ్మెకు పశ్చిమగోదావరి జిల్లా టిడిపి అధ్యక్షురాలు, భీమవరం నియోజకవర్గ ఇన్చార్జ్ తోట సీతారామలక్ష్మి సంఘీభావం తెలియజేశారు. మంగళవారం అంగన్వాడి ఉద్యోగుల నిరసన ప్రాంగణం వద్ద తోట సీతారామలక్ష్మీ మాట్లాడుతూ గత 15 రోజులుగా అంగన్వాడీ ఉద్యోగులపై రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి వారి డిమాండ్లను పరిష్కరించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై శాంతి యుతంగా సమ్మె చేస్తున్న అంగన్వాడీల పోరాటాన్ని అణిచివేస్తూ వారి డిమాండ్లను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి జగన్ కు రానున్న ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి వేండ్ర శ్రీనివాస్ మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగుల డిమాండ్లను సమస్యలను పరిష్కరించకపోగా వారి కార్యాలయాల తాళాలను పగలగొట్టడం జగన్ అరాచక పాలనకు నిదర్శనంమని తెలుపుతూ అంగన్వాడీ ఉద్యోగుల సమ్మెకు సంఘీభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు, గూడూరి సుబ్బారావు, మాజీ కౌన్సిలర్లు ఎద్దు ఏసుపాదం, మైలాభత్తుల ఐజాక్ బాబు, టిడిపి నాయకులు గునుపూడి తిరుపాల్, బొడ్డు మోహన్, పడమట సోమేశ్వరరావు, మరపట్ల శ్యాంబాబు, ఉప్పులూరి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# వంగవీటి రంగాకు జక్కం బాబ్జి నివాళులు



నరసాపురం, డిసెంబర్ 26 (ప్రజాపాలన ప్రతినిధి) : వంగవీటి మోహనరంగా 35వ వర్ధంతి సందర్భంగా మంగళవారం నరసాపురం మండలం చిట్టవరం గ్రామంలో రంగా అభిమాని విస్సా వెంకటేష్ ఆధ్వర్యంలో రంగా వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసాపురం నియోజకవర్గం జనసేన పార్టీ నాయకుడు, వంగవీటి మోహనరంగా వియ్యంకుడు జక్కం బాబ్జి ముఖ్యఅతిథిగా పాల్గొని రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జక్కం బాబ్జి మాట్లాడుతూ రంగా మరణించి 35 సంవత్సరాలు అయినప్పటికీ ఇంకా ఆయన ప్రజల గుండెల్లో కొలువై ఉన్నారని ఆయన చిరస్మరణీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కోపల్లి శ్రీనివాస్, పైడికొండల కృష్ణ, విస్సా గోపాలకృష్ణ, నవాబు, చోడపిండి తాతాజీ, రంగారావు, పోలిశెట్టి బాబి, కేసరి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం



బద్వేల్, ప్రజాపాలన ప్రతినిధి: మన రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ఆడదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా బద్వేల్ మండలం చింతలచెరువు పంచాయతీలో వాలీబాల్ పోటీలు ప్రారంభోత్సవ కార్యక్రమం శాసన సభ్యురాలు డాక్టర్ సుధ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడ విభాగాన్ని ప్రోత్సహించడం ఆరోగ్యానికి మంచిదేనా అందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆడదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు జయప్రదం చేయాలని ఈ కార్యక్రమం మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయి వరకు ఉంటుందని కాబట్టే కార్యక్రమం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు ఈ కార్యక్రమానికి యువ నాయకుడు ఆదిత్య రెడ్డి గారు బద్వేల్ మండల జడ్పిటిసి చిన్న పోల్ రెడ్డి ఎంపీపీ రామసుబ్బారెడ్డి గారు శ్రీకాంత్ రెడ్డి మల్లేశ్వర్ రెడ్డి ఎంపీడీవోలు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు.

# ఘనంగా సిపిఐ 99వ వ్యవస్థాపక దినోత్సవ సంబరాలు





బద్వేల్, ప్రజాపాలన ప్రతినిధి: భారత్ కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 99వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని బద్వేల్ సిపిఐ మండల కార్యదర్శి నాగ దాసరి ఇమ్మానియేల్ ఆధ్వర్యంలోరూరల్ పరిధిలోని తిమ్మరాజు పల్లె మరియు బాలయ్య పల్లె గ్రామాలలో ఆయా శాఖల పరిధిలో సిపిఐ జెండాలు ఆవిష్కరించుకుని ఘనంగా 99వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకో వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైనటువంటి సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి చంద్రమోహన్ రాజు మరియు మండల కార్యదర్శి ఇమ్మానుయేలు మాట్లాడుతూ, 1925 వ సంవత్సరం డిసెంబర్ 26న ఈ భారతదేశం లోని ఆనాటి బ్రిటీష్ పాలకుల బానిసత్వపు చెరల నుండి దేశంలోని బడుగు బలహీన వర్గాలను కాపాడాలని ఉద్దేశంతో సిద్ధాంతాన్ని ఏర్పరచుకొని స్వాతంత్ర ఉద్యమంలో కీలకపాత్ర పోషించి స్వాతంత్రం వచ్చిన తర్వాత తెలంగాణలోని రజాకార్ల నుండి లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు వంచిపెట్టి అనేక రాష్ట్రాలలో సామాన్య ప్రజలకు ఉండడానికి ఇండ్లు బతకడానికి భూమి మరియు అన్ని రకాల సమాన హక్కులు కల్పించాలని నాటి నుండి నేటి వరకు రాజీలేని పోరాటాలు సాగిస్తున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని అలాంటి పార్టీలో సభ్యులుగా ఉండడం ఎంతో గర్వకారణమని ప్రతి సభ్యుడు ప్రజల కోసం సమాన హక్కుల కోసం భవిష్యత్తు పోరాటాలు సిద్ధంగా ఉండాలని వారు కోరారు. నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కులం మతం ప్రాంతం పేరుతో ప్రజలను విడదీసి తమ పబ్బం గడుపుకోవాలని కుట్రపూరిత రాజకీయాలను ప్రజల్లోకి నెడుతున్నాయని అలాంటి వాటిని పేద ప్రజలందరూ ఐకమత్యంతో ఎదుర్కొని ప్రజల్లో చైతన్య కల్పించి వారి కుట్రలను ఛేదించి తిప్పికొట్టేలా ప్రతి పార్టీ సభ్యుడు భవిష్యత్తు ఉద్యమాలకు సిద్ధం కావాలని వారు పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమాలలో సిపిఐ మండల కార్యదర్శి నాగదాసరి ఇమ్మానియుల తో పాటు జిల్లా సమితి సభ్యులు పడిగ వెంకటరమణ, నల్లి పోగు నాగేషం, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ వర్మ నాయకులు సిపిఐ బద్వేల్ మండల నాయకులు .ఆనంద్ రావు, తిరుపాలయ్య కేశవ ఓబయ్య రమేష్ కళ్యాణ్ ప్రవీణ్ గోవయ్య రమణ జయన్న తదితరులు పాల్గొన్నారు

# మా నమ్మకం నువ్వే జగన్ అంటున్న బలిజలు

పోరుమామిళ్ల: ప్రజా పాలన ప్రతినిధి : సామాజిక న్యాయం అంటే ఏమిటో చేసి చూపించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని ఆప్కాస్ స్టేట్ బోర్డ్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. కడప జిల్లా పోరుమామిళ్లలో మంగళవారం ఆయన స్వగృహంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బలిజలకు జగనే సీఎం ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 1978 నుంచి పిసిసి ప్రెసిడెంట్ గా ఉన్నప్పుడు బలిజ సామాజిక వర్గ నాయకుడు వంగవీటి మోహన్ రంగాను ప్రోత్సహించి విజయవాడ ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చి ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది అన్నారు. 2004లో వైయస్సార్ అధికారంలో వచ్చాక బలిజ, కాపు సామాజిక వర్గానికి చెందిన ఎంతోమంది నాయకులకు ఎమ్మెల్యే, మంత్రి పదవులు ఇచ్చారు. అదే కోవాలో 2019లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక గడిచిన నాలుగున్నర




సంవత్సరంలో దాదాపు పదిమంది బలిజ కాపు సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలను పంతులుగా చేశారు. కడప జిల్లాలో శ్రీరామచంద్రయ్య ఎమ్మెల్సీగా, సింగసాని గురు మోహన్ అన్నమయ్య జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్గా, మర్రి రవికుమార్ రాజంపేట మున్సిపల్ వైస్ చైర్మన్ గా, పోరుమామిళ్ళకు చెందిన నాకు ఆప్కాస్ స్టేట్ బోర్డ్ డైరెక్టర్గా నియమించారన్నారు. బలిజ సామాజిక వర్గానికి మరింత రాజకీయ ప్రాధాన్యత ఇచ్చేందుకు సీఎం జగన్ కృతనిశ్చ యంతో ఉన్నారన్నారు. త్వరలోనే బలిజలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు కానున్నదని మా నమ్మకం నువ్వే జగన్ అని అంటున్నారని ఆప్కాస్ స్టేట్ బోర్డ్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ చక్రవర్తి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బలిజ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బలిజ నాయకులు వైస్ ఎంపీపీ చెన్ను రాజశేఖర్, గానుగపెంట సర్పంచ్ వీరభద్రుడు, రాళ్లపల్లి నరసింహులు, భూతప్ప, మద్దిలేటి, బండి వెంకటసుబ్బయ్య, మనోహర్, తదితరు నాయకులు పాల్గొన్నారు.




















**కావలెను**

స్నేహ గ్రూప్ విజయవాడ, గుంటూరు, వైజాగ్ హైదరాబాద్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. నెలకు రూ.15,000/- జీతం, ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును. ఆసక్తి గలవారు మీ వివరాలని ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.
7660027683, 91549 58315

# ఎన్నికల వేళ... వరుస సమ్మెలు తలకు మించిన భారంగా హామీలు

రాజమండ్రి, డిసెంబర్ 26,: ఓవైపు అంగన్వాడీలు 15 రోజులుగా సమ్మె చేస్తున్నారు. ఇప్పుడు కాంట్రాక్ట్, అవుట్‌సోర్స్ ఉద్యోగులు కూడా అదే బాట పట్టబోతున్నారు. మొత్తానికి ఈ వ్యవహారం ప్రభుత్వానికి పెద్ద తలనొప్పిగా మారే అవకాశాలు ఉన్నాయి. ప్రతిపక్షనేతగా ఇచ్చిన హామీలు నెరవేర్చాలని వీళ్లంతా రోడ్డు ఎక్కుతున్నారు. ఎన్నికల కోసం వైసీపీ సిద్ధమవుతున్న టైంలో రాష్ట్రంలో జరుగుతున్న కొన్ని పరిణామాలు ఆ పార్టీని కలవర పెడుతున్నాయి. సమస్యల పరిష్కారం కోసం ఒక్కొక్కరుగా కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు రోడ్లపైకి వస్తున్నారు. ఇప్పటికే 15 రోజులుగా సమ్మెలో ఉన్న అంగన్‌వాడీలు తమ డిమాండ్ పూర్తిగా నెరవేర్చే వరకు తగ్గేదేలే అంటున్నారు. వీళ్లకు ఇప్పుడు మిగతా శాఖల కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు కూడా జత కలవబోతున్నారు. ప్రతిపక్ష నేతగా ఉన్న టైంలో జగన్ మోహన్ రెడ్డి చేసిన పాదయాత్రలో వివిధ వర్గాలకు హామీలు ఇచ్చారు. వాటినే అమలు చేయాలనే డిమాండ్ తీవ్రమవుతోంది. అలా డిమాండ్ చేస్తూ రోడ్డు ఎక్కిన వారిలో ముందు వరసలో ఉన్నారు అంగన్వాడీ వారిని చూసి ఇప్పుడు సమగ్ర శిక్ష సిబ్బంది కూడా ఆందోళన బాటపడుతోంది.




గతంలో ఎన్నడు లేనివిధంగా దాదాపు 15 రోజులుగా అంగన్‌వాడీలు చేస్తున్న ఆందోళన కారణంగా సెంటర్‌లు మూతపడ్డాయి. ఐదు రోజులుగా సమగ్ర శిక్ష సిబ్బంది కూడా సమ్మె చేస్తున్నారు. మునిసిపల్ కార్మికులు కూడా అదే దారిలో వెళ్లనున్నారు. సమస్యల పరిష్కారం కోరుతు సమ్మె నోటీసు ఇచ్చారు. వీళ్లందరికీ తోడు గురువారం నుంచి వీఆర్ఏలు నిరసనలకు పిలుపునిచ్చారు. కొత్త ఏడాదిలో ఫీల్డ్ అసిస్టెంటులు చలో విజయవాడ అంటున్నారు. ఇలా ఒక్కొక్కరు రోడ్లపైకి వస్తుండటం వారికి ప్రతిపక్షాలు మద్దతు ఇవ్వడంతో అధికార పార్టీ ఉక్కిరి బిక్కిరి అవుతోంది. ఈ పరిస్థితి శాంతింప జేసేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఫలితాలను ఇవ్వడం లేదు. ఆయా సంఘాలతో జరుపుతున్న చర్చల్లో పురోగతి కనిపించడం లేదు. సాధారణ డిమాండ్‌లకు ప్రభుత్వం ఒకే చెబుతున్నా... ఉద్యోగుల జీతాల పెంపునకు మాత్రం ప్రభుత్వం ముందుకు రావడం లేదు. అక్కడే చర్చలు విఫలమవుతున్నాయి. ఇప్పటికే సమ్మె బాటలో ఉన్న అంగన్‌వాడీలకు ప్రత్యామ్నాయంగా ఏర్పాట్లు చేసినా స్పందన రావడం లేదు. దీనిపై ఉద్యోగులు మరింత గరం అవుతున్నారు. సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం మరింత జటిలం చేస్తోందని రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉపాధ్యాయులు చలో విజయవాడ పిలుపునిస్తే ఉక్కుపాదంలో అణిచవేసింది ప్రభుత్వం. ఇప్పుడు అంగన్వాడీల ఆందోళనలను కూడా అదే మాదిరిగా చల్లార్చాలని ప్రయత్నించి విఫలమైంది. ఎన్నికలు దగ్గరపడుతున్న టైంలో వారిపై దుందుడుకు చర్యలు కూడా తీసుకోలేకపోతోంది. ఆచితూచి వ్యవహరిస్తోంది. అందుకే వారిని స్ఫూర్తిగా తీసుకుంటున్న మిగతా విభాగాలకు చెందిన ఉద్యోగులు కూడా సమ్మె సైరన్ మోగిస్తున్నారు. ఇలా ఒక్కొక్కరుగా సమస్యల పరిష్కరించాలని రోడ్లపైకి వస్తుండటం అధికార పార్టీకి మింగుడుపడటం లేదు. ఎన్నికల కాలంలో ఇది ఎటు దారి తీస్తుందో అన్న కంగారు మాత్రం వారిలో కనిపిస్తోంది. గతంలో అండగా నిలిచిన వర్గాలు ఇలా ఎదురు తిరగడం కలవరపరుస్తోంది. ఆందోళన చేస్తున్న ఆయా వర్గాలు కనిపించిన వైసీపీ లీడర్లను కలిసి తమ విన్నపాలు తెలియజేస్తున్నారు. వారు ఏమైనా తేడాగా మాట్లాడితే అక్కడే ఇచ్చిపడేస్తున్నారు. అందుకే తమకు డిమాండ్ విన్నవించడానికి వస్తున్న వారిని సాదరంగా ఆహ్వానించి ఎలాంటి హామీలు ఇవ్వకుండా పరిశీలిస్తాం చూస్తాం చెబుతాం అన్న డైలాగ్‌లకే పరిమితం అవుతున్నారు. ఈ మధ్య చర్చల సందర్భంగా మంత్రి ఉషశ్రీ చేసిన కామెంట్స్‌పై అంగన్‌వాడీలు తీవ్రంగా మండిపడ్డారు. మొబైల్ బిల్స్, చీరపై ఆమె చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. వైసీపీకి చెందిన ఓ లీడర్ కూడా వీళ్లపై రుసరుసలాడారు. దీనిపై కూడా అంగన్‌వాడీ సిబ్బంది ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా సమ్మె చేస్తున్న వారిపై కామెంట్స్ వివాదాస్పదం కావడంతో మిగిలిన నేతలు అలర్ట్ అయ్యారు. వాళ్లు మౌన వృత్తాన్ని పాటిస్తున్నారు.

# నల్లమలలో 16వ శతాబ్దపు శాసనాలు



ఒంగోలు, డిసెంబర్ 25, : చరిత్రకు ఆధారాలు శాస నాలు, గ్రంథాలు.. తెలుగు భాష చాలా పురాతనమైనది. ఎంతో అం దమైనది కూడా. శాసనాలు అంటే పురాతన కాలంలో రాయి, రాగిరేకు ఆంటి వాటిపై రాసిన అక్షరాలు. పురాతన కాలంలో కాగితం, కాగితంతో తయారు చేసిన గ్రంథాలు ఉపయోగించని కాలంలో రాజులు, చక్రవర్తులు, సామంతులు, జమీందారులు.. తమ రాజ్యపు అధికారిక శాసనాలను రాళ్ళపై, రాతి బండలపై, రాగి రేకులపై చెక్కించి భద్రపరచేవారు. ఇలాంటి అధికారిక ప్రకటనలనే శాసనం అనేవారు. ఉదాహరణకు 'శిలాశాసనం' అంటే శిలపై చెక్కించిన శాసనం. ఈ శాసనాలన్నీ ప్రస్తుతం భారత పురాతత్వ శాఖ ఉంటాయి. ఇక తాజాగా నల్లమల అడవుల్లో తెలుగు శాసనాలు దర్శనమిచ్చాయి. ఏపీలోని ప్రకాశం జిల్లా పాలుట్ల గ్రామం వద్ద నల్లమల అడవిలో ఉన్న పోలేరమ్మ దేవాలయం సమీపంలో తెలుగు శాసనం కనిపించింది. 16వ శతాబ్దానికి చెందిన రెండు తెలుగు శాసనాలు ఇవి. యర్రగొండపాలెం మండలం, పాలుట్ల వద్ద ఉన్న నల్లమల అడవుల్లోని పోలేరమ్మ దేవాలయం సమీపంలో ఒక పలకపై చెక్కబడి ఉన్నాయి. పోలేరమ్మ స్థానిక గ్రామ దేవత. ఈ శాసనాలను పరిశీలించింది పురావస్తు శాఖ. మైసూరులోని పురావస్తు శాఖ డైరెక్టర్మునిరత్నం రెడ్డి ఈ శాసనాలపై స్పందించారు. గురజాలకు చెందిన లింగబత్తుని కుమారుడు జంగం పోలేరమ్మ దేవికి ఊయల స్తంభాలు కట్టినట్లు ఒక శాసనంలో నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.ఇక మరో శాసనంపై అక్షరాలు స్పష్టంగా కనిపించడంలేదు. పులితో పోరాడుతున్న వీరుడిని సూచిస్తున్నట్లుగా ఒక శాసనంపై కనిపిస్తోంది.

# ఎవరికిఎర్త్.. ఎవరికిబెర్త్... తూగోలో చర్చోపచర్చలు



కాకినాడ, డిసెంబర్ 26,: రాబోయే ఎన్నికల్లో టీడీపీ జనసేన పార్టీలు కలిసి పోటీ చేస్తాయని ఆయా పార్టీల అధినాయకత్వం ఇప్పటికే ప్రకటించిన నేపథ్యంలో జనసేనకు పట్టున్న ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ముఖ్యంగా టీడీపీ ఆశావహుల్లో ఒకటే టెన్షన్ పట్టుకుంది. ఇన్నాళ్లు ప్రజల్లో తామే అభ్యర్థులమన్న నమ్మకంతో కష్టపడ్డ టీడీపీ నాయకుల ఆశలు గల్లంతవ్వడం ఖాయమని ప్రచారం జరుగుతుండడంతో గెలుపు దగ్గర్లోనే ఉన్నా పోటీచేసే అవకాశం లేకపోతోందంటూ తలలు పట్టుకుంటున్నారట. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ప్రధానంగా ఏడు నుంచి తొమ్మిది స్థానాల్లో జనసేన ఎగరేసుకుపోతుందని జోరుగా ప్రచారం జరు గుతుండడంతో ఆ ని యోజవర్గాల్లోని టీడీపీ నియోజకవర్గ ఇంఛార్జులు ఒకటే హైరానా పడుతున్నారు. జనసేన పార్టీకు మంచి పట్టున్న ప్రాంతం అంబేడ్కర్ కోనసీమ జిల్లా కాగా ఈ జిల్లా పరిధిలోనే మూడు స్థానాలు జనసేన పోటీచేస్తుందని ఇప్పటికే ఆ పార్టీ నాయకులు బాహాటంగా చెప్పుకుంటున్నారు. ఇందులో ప్రధానంగా రాజోలు, అమలాపురం, రామచంద్రపురం, పి.గన్నవరం నియోజకవర్గాల పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. గత ఎన్నికల్లో రాజోలు నియోజకవర్గం జనసేన పార్టీ గెలుచుకున్న ఏకైక నియోజకవర్గం. అయితే ఎమ్మెల్యే రాపాక వరప్రసాద్ వైసీపీ గూటికి చేరుకోవడంతో ఈ స్థానం నుంచి ఈ ఎన్నికల్లో జనసేన పార్టీ గెలిచి తీరుతామని మలికిపురం వారాహి సభ సందర్భంగా స్వయంగా జనసేనాని ప్రకటించారు. అయితే ఇక్కడ టీడీపీ నుంచి బలమైన అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు ఉండడం ఈసారి టీడీపీనే దక్కించుకుంటుందని ప్రచారం జరుగుతుంది. అమలాపురం నియోజకవర్గం నుంచి జనసేన పార్టీ పోటీ చేస్తుందని ఆ పార్టీ నాయకులు చెప్పుకుంటున్నారు. జిల్లా హెడ్ క్వార్టర్‌ను టీడీపీ వదులకుంటుందా అంటూ టీడీపీ నాయకులు చెప్పుకుంటున్నారు. టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ అయితాబత్తుల ఆనందరావుపై సొంత పార్టీలోనే వ్యతిరేకత ఉండడంతో జనసేనకు కలిసి వచ్చే అంశంగా మారింది. దీంతో జనసేనకు టిక్కెట్టు ఇవ్వాలని ఆ పార్టీ ఇంచార్జ్ శెట్టిబత్తుల రాజబాబు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక పి.గన్నవరం నుంచి జనసేనకు టిక్కెట్టు ఇవ్వాలని ప్రయత్నాలు చేస్తుండగా ఒకే జిల్లాలో రెండు ఎస్సీ రిజర్వ్డు స్థానాలనుంచి జనసేనకు కేటాయించడం జరగదని చర్చ జరుగుతుంది. రామచంద్రపురం నియోజకవర్గంలో టీడీపీ నేత రెడ్డి సుబ్రహ్మణ్యంకు సీటు ఇస్తారని అనుకుంటున్నా ఇక్కడ జనసేన పార్టీనే బరిలోకి దింపే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. కాకినాడ జిల్లా పరిధిలోని పిఠాపురం నియోజకవర్గం గెలుపుపైనే జనసేన పార్టీ ఆశలు పెట్టుకున్న పరిస్థితి ఉంది. ఈ నియోజకవర్గం జనసేనకు కన్ఫర్మ్ అని తెలుస్తోంది. ఇక తుని, కాకినాడ రూరల్, జగ్గంపేట నియోజకవర్గాల్లో కూడా జనసేన పోటీచేసే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. తూర్పుగోదావరి జిల్లాలో రాజానగరం సీటు జనసేనకే ఖరారు కాగా ఇప్పటికే ఈ నియోజకవర్గ జనసేన అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ ప్రచారం చేసుకుంటున్నారు. ఇక రాజమండ్రి రూరల్ నియోజకవర్గం నుంచి కూడా జనసేన బరిలో దిగనుందని ప్రచారం జరుగుతుంది. రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలో తిరుగులేని నాయకునిగా పేరున్న టీడీపీ సీనియర్ నేత గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఈ సారి పోటీ చేయరని, పార్టీ అధికారంలోకి వస్తే ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రిని చేసే అవకాశం ఉందని స్థానికంగా జోరుగా ప్రచారం సాగుతోంది.

# సిద్ధమవుతున్న పందెం కోళ్లు



ఏలూరు, డిసెంబర్ 26,: తెలుగు రాష్ట్రాలలో పెద్ద పండుగ సంక్రాంతి. రైతుల పండుగాను మూడు రోజుల పాటు తెలుగు జిల్లాలో వందల కోట్లతో కోళ్లపై పందేలు ఖాస్తు డబ్బుల పండుగగా పందెం రాయుళ్ల సంక్రాంతిని జారుకుంటారు. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో సంక్రాంతి పందేళ్లకు కోళ్లను తయారు చేస్తున్నారు. సంక్రాంతి పండుగకు, కోస్తాజిల్లాలో జరగబోయే కోడి పందెలను వీక్షించడానికి ప్రధానంగా సినీ, వ్యాపార ప్రముఖులు, రాజకీయ నాయకులు వస్తారు. 2024 సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నెల రోజుల ముందు నుంచే పందెం రాయుళ్లు కోళ్లకు శిక్షణ ఇస్తున్నారు. కోళ్లను బలపరిచేందుకు వ్యాయామాలు చేయిస్తున్నారు.కోడి పందెల నిర్వాహకులు పందెం బరిలో నిలిచే కోళ్లను ఎంపిక చేసుకోవడం, వాటికి శిక్షణ, పౌష్టికాహారం శరీర పటుత్వానికి ప్రత్యేక వ్యాయామం చేయిస్తూ పందేం రాయుళ్లు కోళ్లను పందెలకు సిద్ధం చేస్తున్నారు. ఇందులో భాగంగానే కోళ్లల్లో కొవ్వు తగ్గి పోవడానికి ప్రత్యేక వ్యాయామలు చేయిస్తూ బరిలో ఉన్న కోడి మీదికి ఎగురుతూ విరుచుకుపడడానికి మూడు నెలల ముందు నుంచే కోడి శరీర అకృతిని బట్టి కోడికి ఉదయం 30–40 గ్రాముల ఉడకబెట్టిన మటన్, 5 బాదం పప్పు, రెండు వెల్లుల్లి, ఒక ఎండు ఖర్జురా, ఉడికించిన గుడ్డు ముక్కలను ఆహారంగా ఇస్తున్నారు. ఇక సాయంత్రం చోళ్లు, మెరికాలు, గంతులు అందిస్తున్నారు.సంక్రాంతి పండుగకు జరగబోయే కోడి పందెలకు కోళ్లను పెంపకందారులు తయారు చేస్తున్నారు. పుంజు శరీరం గట్టిపడేందుకు నొప్పులేమైనా ఉంటే తగ్గేందుకు ప్రత్యేక ట్రైనర్లతో నీళ్ల పోతలు, శాఖలు చేయిస్తారు. ఇందుకు వేప, జామాయిల్, కుంకుడు, వెదురు, వాయిల తదితర ఆకులు, తుమ్మ బెరడు, తోక మిరియాలు, పసుపు కొమ్ములు తదితర 20 రకాల వాటిని నీటిలో వేసి గంటల కొద్దీ మరిగిస్తారు. ఈ ద్రావణాన్ని చిన్న తొట్టెలో కోడి తట్టుకునే వేడి వరకు చల్లార్చుతారు. ఆ తర్వాత అందులో పుంజును ఉంచి పైనుంచి ద్రావణం పోస్తూ వారం రోజుల వ్యవధిలో ఒకటి రెండుసార్లు నీళ్లపోతలు చేయిస్తారు. చివరిగా శాఖల కోసం పొయ్యిపై మూకుడిని వేడి చేస్తూ.. అందులో చీప్ లిక్కర్ చిమ్మినప్పుడు వచ్చిన ఆవిరిని మెత్తటి గుడ్డకు పట్టించి దాన్ని కోడి శరీరమంతా అద్దుతారు.సంక్రాంతి పందెం బరిలో నిలబడే ప్రత్యర్థి కోడిని ఓడించడమే లక్ష్యంగా పందెం రాయుళ్లు కోడి పుంజులకు శిక్షణ ఇస్తున్నారు. ఇంట్లో, తోటలలో, పొలాలు, చెరువుల వద్ద పెంచే కోడి పుంజుల కంటే ఎక్కువగా నాటుకోళ్ల కేంద్రాలలో కోడి పుంజులను కొనుగోలు చేసి వాటిని పందెలకు సిద్ధం చేయిస్తున్నారు. దేశ, విదేశాలలోని ప్రధాన నగరాల్లో స్థిరపడిన సొంత ఊరివారికీ కోడి పందెలపై ఆసక్తి, ఉత్సాహం ఎక్కువ ఉండడంతో ఆన్‌లైన్ పుంజులను కొనుగోలు చేసి పెంపకదారులకి అధిక మొత్తంలో అడ్వాన్స్ చెల్లిస్తున్నారు.కోడి పుంజులను వివిధ రంగులలో కాకి, డేగ,నెమలి, అబ్రాస్, పచ్చకాకి, కేతువ తదితర జాతుల నుంచి రెండు సంవత్సరాల పుంజును పందెలకు సిద్ధం చేస్తారు. ఎంపిక చేసుకున్న పుంజులకు ఎలాంటి అనారోగ్య సమస్య లేకుండా వాటికీ వైద్యులతో వారం రోజుల పాటు పర్యవేక్షిస్తారు. పందెం బరిలో గెలవటానికి వ్యాయామ, పౌష్టికహారం అందిస్తూ కోడి పుంజులు తయారు చేస్తున్నారు. ఇదిలా ఉంటే.. సంక్రాంతి పండుగకు మూడు నెలల ముందు నుంచే కోడి పుంజులపై లక్షలలో వ్యాపారం జరుగుతుంది.పందెనికి ఎంపిక చేసుకునే పుంజు సుమారు 50 వేల నుంచి లక్షల రూపాయల్లో డిమాండ్ ఉంటుంది. ఎంపిక చేసుకున్న పుంజు వ్యాయామనికి, పౌష్టికహారం ఖర్చు సుమారు 20 వేల రూపాయల నుంచి 40 వేల రూపాయల దాక పందెం రాయుళ్ళు ఖర్చు పెడుతున్నారు. పందెనికి పుంజును సిద్ధం చేసే ట్రైనరికి 15 నుంచి 25 వేల రూపాయల వరకు జీతాలు ఇస్తున్నారు.

# మా కొద్దు.. ఎంపీ..

విజయవాడ, డిసెంబర్ 26,: అధికార పార్టీలో కొందరు ఎమ్మెల్యేలను స్థాన చలనం తప్పదని ఇప్పటికే సంకేతాలు జారీ చేసిన వైసీపీ అధిష్ఠాం వారిలో కొందరిని పార్లమెంటుకు పంపించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది.. అయితే వారి నుంచి మాత్రం ఎటువంటి అంగీకారం కనిపించడం లేదని తెలుస్తోంది. ఫలానా స్థానం నుంచి మీరు ఎంపీగా పోటీచేయాల్సి ఉంటుంది. అందుకు సిద్ధంగా ఉండండి అంటే బాబోయ్ ఎంపీగా పోటీనా.. మావల్లకాదండీ అంటూ ఏదోలా సైడ్ అవ్వడానికి ప్రయత్నిస్తున్నారట పలువురు ఎమ్మెల్యేలు..దాదాపు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు కలిపి ఒక పార్లమెంటు స్థానం కాగా ఇప్పుడు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పార్లమెంటు అభ్యర్థులుగా పోటీ చేసేందుకు అభ్యర్థులు దొరకని పరిస్థితి కనిపిస్తోందట. ఎవ్వరిని వెళ్లమన్నా ఆచితూచి అడుగులు వేస్తున్నారని తెలుస్తోంది. సిట్టింగ్ ఎమ్మెల్యేలతోపాటు ఆశావహులు ఎవ్వరిని ఎంపీగా పోటీచేయాలని అధిష్ఠానం సూచించినా మావల్ల కాదులేండి అంటున్నారట.ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ప్రస్తుతం రాజమండ్రి ఎంపీగా మార్గాని భరత్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆయన్ను రాజమండ్రి సిటీ నుంచి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా బరిలో దింపేందుకు ఇప్పటికే నిర్ణయం తీసేసుకుంది పార్టీ. కాకినాడ ఎంపీగా ఉన్న వంగా గీతను పిఠాపురం పం పించనుందని ప్రచారం సా గుతోం ది. అమలాపురం నియోజకవర్గం నుంచి చింతా అనురాధ ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తుండగా ఆమె కూడా ఎక్కడో ఓ చోట అసెంబ్లీ సిటు ఇవ్వాలని గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఉన్న మూడు పార్లమెంటు స్థానాలు ఖాళీ అయిన పరిస్థితి ఉంది. ఈ మూడు స్థానాల్లోనూ ఎవ్వరిని బరిలో దింపాలన్న ఆలోచనలో అధినాయకత్వం నిమగ్నమయ్యింది కానీ అభ్యర్థులు దొరకని పరిస్థితి ప్రస్తుతం కనిపిస్తోందట..ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మూడు పార్లమెంటు నియోజకవర్గాలుండగా అందులో అమలాపురం ఎస్సీ రిజర్వ్డు. ఇక్కడ పోటీ చేయిం చేందుకు ముందు టీడీపీలో ఎంపీగా పనిచేసిన ప్రస్తుత ఎమ్మెల్సీ డాక్టర్ పండుల రవీంద్రబాబును రంగంలోకి దింపాలనే ఆలోచన చేసింది. అయితే ఆయన కూడా ఎంపీ కంటే కూడా పి.గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని అధిష్టానం ముందు ప్రపోజల్ పెట్టారు.దీంతో ఈ స్థానం భర్తీ చేసేందుకు ఏలూరు జిల్లాలోని ఎస్సీ రిజర్వ్డు స్థానం అయిన చింతలపూడి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మట్ల ఎలీజాను బరిలో దింపేందుకు ప్రయత్నించింది. అయితే ఆయన దీనికి సుముఖత వ్యక్తం చేయకపోవడంతోపాటు తాను చింతలపూడి నుంచి ఎమ్మెల్యేగా పోటీచేస్తానని, తప్పక గెలిచి తీరుతానని ముఖ్యమంత్రి జగన్ ముందు తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారట. రాజమండ్రి స్థానం నుంచి మంత్రి చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ లేదా షర్మిలా రెడ్డిని రంగంలోకి దించాలని ప్రయత్నిస్తుందట. కాకినాడ పార్లమెంటు స్థానం నుంచి మాజీ మంత్రి, కాకినాడ రూరల్ శాసన సభ్యుడు కురసాల కన్నబాబును పోటీలో దించాలని ఆలోచనలో జగన్ ఉన్నారని చర్చ జరుగుతోం ది.పార్లమెంటు సభ్యునిగా పోటీ చేయాలంటే చాలా ఖర్చుతో కూడు కున్న వ్యవహారమని అభ్యర్థులు వెనక్కి తగ్గుతున్నట్లు తెలుస్తోంది. పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని అన్ని అసెంబ్లీ స్థానాలకు పోటీ చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థులకు ఆర్థికంగా తోడ్పాటు నందివ్వడం అనేది సంప్రదాయంగా వస్తూ ఉంది. ఎంపీ అభ్యర్థి ఆవిధంగా సర్దుబాటు చేయకపోతే ఎమ్మెల్యే అభ్యర్థులు క్రాస్ ఓటింగ్‌కు ప్రోత్సహిస్తారని, ఎంపీకి వీరు ఓటు ఎలా వేసుకున్నా అసెంబ్లీ స్థానానికి మాత్రం తనకే వేయాలని సూచించే అవకాశం లేకపోలేదు. దీంతో ఓటమి తప్పదని భయ పడు తున్నారట. అంతే కాకుండా ఎంపీ గా గెలిచినా స్థానికంగా.

# ఏపీలో గ్యారంటీలను నమ్ముకుంటున్న కాంగ్రెస్



విజయవాడ, డిసెంబర్ 26,: ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ ఉందా? లేదా? అనే డౌట్‌కు చెక్ పెడుతూ స్ట్రాటెజీస్‌కు క్లాప్ కొట్టింది కాంగ్రెస్ హైకమాండ్. ఏపీ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్‌గా మాణిక్యం ఠాకూర్‌కు బాధ్యతలు అప్పగించారు. కర్ణాటక, తెలంగాణలో పవర్ చేజిక్కింది. అంతే వైట్ నాట్ ఏపీ? అంటూ రాహుల్ గాంధీ బెల్ మోగించారు. తెలంగాణ ఎన్నికల టైమ్ నుంచే ఆయన ఇప్పుడు ఏపీపై స్పెషల్ ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. రాహుల్ మాట రీసౌండ్ ఇవ్వడమే కాకుండా ఏపీ కాంగ్రెస్‌లో కదలిక కన్పించింది. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటనలు, బెజవాడలో పొలిటికల్ ఎఫైర్స్ మీటింగ్, ఇలా చాన్నాళ్ల తరువాత ఢిల్లీతో ఫోన్–ఇన్‌ల పర్వం మొదలైంది.రాహుల్ ఏపీపై ప్రధానంగా దృష్టి పెట్టడంతో రీసెంట్ టైమ్‌లో యాక్టివిటీ పెరిగింది. అందుకు నిదర్శనంగా హైకమాండ్ నుంచి ఏపీ కాంగ్రెస్ నేతలకు లేటెస్ట్‌గ పిలుపు వచ్చింది. డిసెంబర్ 27న ఏఐసీసీ చీఫ్ మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో సమాలోచనలు జరుగనున్నాయి. ఏపీపై రాహుల్ స్పెషల్ ఫోకస్ పెట్టారనదీ క్లియర్. మరి ఏపీ స్పెషల్ స్టేటస్ ప్రధాన అజెండాగా ఉండబోతుందా? కర్ణాటకలో ఐదు.. తెలంగాణలో ఆరు.. ఏపీలో ఎన్ని గ్యారెంటీలు ఉంటాయి..? అనేదీ ఆసక్తికరంగా మారింది.కర్ణాటక, తెలంగాణ ఎన్నికల్లో రాహుల్ ప్రియాంక విస్తృతంగా పర్యటించారు. పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. ఇక ఏపీలో కూడా రాహుల్. ప్రియాంక పర్యటనలు ఉంటాయని ఏపీ పీసీసీ చీఫ్ గిడుగు రుద్రరాజు ఇప్పటికే చెప్పారు.

# ఈవీలను డామినేట్ చేస్తున్న హైబ్రిడ్ వాహనాలు

- పెరుగుతున్న ఈవీ అమ్మకాలు.. ● ఈవీ వాహనాలపై సందేశాలు ఆధునిక ఫీచర్లతో హైబ్రిడ్ వాహనాలు







**న్యూఢిల్లీ :** దేశంలో విద్యుత్ వాహనాల కంటే హైబ్రీడ్ వాహనాల అమ్మకాలు పెరుగుతున్నాయి. హైబ్రీడ్ వాహనాల్లో పెట్రోల్ ఇంజిన్‌తో పాటు, ఎలక్ట్రిక్ మోటార్ కూడా ఉంటుంది. దీని సహాయంతో హైబ్రీడ్ వాహనాల మైలేజీ మెరుగ్గా ఉంటోంది. ప్రస్తుతం విద్యుత్ వాహనాల ధరలు ముఖ్యంగా కార్ల ధరలు చాలా ఎక్కువగా ఉన్నాయి. మైలేజీతో పాటు హైబ్రీడ్ వాహనాల్లో అత్యాధునిక ఫీచర్లు ఉంటున్నాయి. దీంతో కస్టమర్లు వీటి పట్ల ఆకర్షితులవుతున్నారని ఆటో పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. దేశంలో చాలా మంది కస్టమర్లు కారు కొనుగోలు చేసే ముందు రకరకాల ఆప్షన్లను పరిశీలిస్తున్నారు. ఇందులో ముఖ్యంగా ఎలక్ట్రిక్, సీఎన్‌జీ, హైబ్రీడ్ వాహనాలను పరిశీలించి నిర్ణయాలు తీసుకుంటున్నారు. వీటిలో ఎక్కువ మంది కస్టమర్లు విద్యుత్ కార్లకు ప్రత్యామ్నాయంగా హైబ్రీడ్ కార్లను ఎంపిక చేసుకుంటున్నారని కంపెనీలు గుర్తించారు. ఫలితంగా 2023లో కార్ల కంపెనీలు భారీ స్థాయిలో హైబ్రీడ్ కార్లను మార్కెట్‌లోకి తీసుకు వచ్చాయి. 2023లో ఇప్పటి వరకు 51 మోడల్ హైబ్రీడ్ కార్లు మార్కెట్లోకి వస్తే, కేవలం 29 విద్యుత్ కార్లు మాత్రమే వచ్చాయి.

### ధర తక్కువ


విద్యుత్ కార్లతో పోల్చితే హైబ్రిడ్ కార్ల ధరలు తక్కువగా ఉన్నాయి. దీంతో పాటు విశ్వసనీయత, తక్కువ నిర్వహణఖర్చు వంటి అంశాలు కస్టమర్లకు ఎక్కువగా ఆకర్షిస్తున్నాయి. కార్లలో ఆధునిక ఫీచర్లు కూడా ఆకర్షణీయంగా ఉంటున్నాయి. విద్యుత్ కార్ల విషయంలో ప్రస్తుతం మార్కెట్‌లో ఒకసారి ఛార్జింగ్ చేస్తే అత్యధికంగా 400-450 కి.మీ కంటే ఎక్కువ రేంజ్ ఇచ్చే కార్లు లేవు. వాస్తవ రేంజ్ దీని కంటే కూడా తక్కువగానే ఉంటుంది. ఛార్జింగ్ సదుపాయలు కూడా పెద్దగా పెరగకపోవడం, పెట్రోల్, హైబ్రీడ్ కార్లతో పోల్చితే చాలా ఎక్కువగా ఉండటం వంటి కారణాల మూలంగా ఈవీల పట్ల కస్టమర్లు ఎక్కువ ఆకర్షితులు కావడంలేదు. హైబ్రీడ్ కార్ల సరాసరి ధర 16.98 లక్షలుగా ఉంది. అదే విద్యుత్ కార్ల సరాసరి ధర 17.71 లక్షలుగా ఉందని మార్కెట్ పరిశోధన సంస్థ జిటో డైనమిక్స్ తెలిపింది. 2023 లో జనవరి నుంచి నవంబర్ వరకు జరిగిన మొత్తం ప్యాసింజర్ కార్ల అమ్మకాల్లో హైబ్రీడ్ కార్ల వాటా 12.6 శాతంగా ఉంది. ఇదే కాలంలో విద్యుత్ కార్ల వాటా 2.3 శాతంగా మాత్రమే ఉంది.

పూర్తి విద్యుత్ కార్లను వినియోగదారులు అంగీకరించే ముందు మధ్యంతరంగా హైబ్రీడ్ కార్ల వైపు మొగ్గు చూపుతున్నారని మార్కెట్ నిపుణులు అభిప్రాయడుతున్నారు. దేశంలో ఎక్కువగా అమ్ముడవుతున్న టాటా నెక్సాన్ విద్యుత్ కారు ధర 18.69 లక్షలుగా ఉంటే, మారుతీ సుజుకీ హైబ్రీడ్ కారు గ్రాండ్ విటారా 18.33 లక్షలకు వస్తోంది. కస్టమర్లు ఎలాంటి సందేహాలు లేకుండా విద్యుత్ కార్లను కొనుగోలు చేసేందుకు మరో మూడు నాలుగు సంవత్సరాలు పడుతుందని మార్కెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నారు. ఛార్జింగ్ సదుపాయాలు గణనీయంగా పెరిగితే రేంజ్ గురించిన ఆందోళనలు ఉండవని ఈ వర్గాలు తెలిపాయి. దీంతో పాటు ఒక ఛార్జింగ్‌కు ఎక్కువ రేంజ్ ఇచ్చే కార్లు కూడా ఎక్కువగా అందుబాటులోకి రావాల్సి ఉంటుందని, వీటి ధరలు కూడా తగ్గాల్సి ఉందని ఈ రంగంలోని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. కార్ల అమ్మకాలు పెరిగితే ధర కొంతమేర తగ్గుతుందని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

హైబ్రీడ్ కార్లతో పోల్చితే విద్యుత్ కార్ల విషయంలో పెట్రోల్ ఖర్చు రూపంలో రెండు సంవత్సరాల్లో 80 శాతం కలిసి వస్తుందని, రిపేర్లు, ఇతర నిర్వాహణ ఖర్చుల రూపంలో 36 శాతం విద్యుత్ కార్లలో తక్కువగా ఉంటుందని జిటో డైనమిక్స్ తెలిపింది. దీర్ఘకాలంలో విద్యుత్ కార్ల నిర్వహణ తక్కువ ఖర్చు అవుతుందని పేర్కొంది. 2017తో పోల్చితే 2023 నాటికి ఇండియన్ ఈవీ కార్ల మార్కెట్ 100 శాతం వృద్ధిని నమోదు చేసింది. 2022 లో దేశంలో విద్యుత్ కార్లు 44,489 యూనిట్ల అమ్మకాలు జరిగితే 2023 నాటికి 89,137 యూనిట్ల అమ్మకాలు జరిగాయి. 2024లో విద్యుత్ కార్ల అమ్మకాలు మరింతగా పెరుగుతాయని భావిస్తున్నారు. 2024లో మారుతీ సుజుకీతో పాటు, ప్రస్తుతం వీటిలో మార్కెట్ లీడర్‌గా ఉన్న టాటా మోటార్స్ కూడా మరిన్ని కొత్త ఈవీ మోడల్స్‌ను మార్కెట్‌లోకి తీసుకురానున్నాయి. 2028 నాటికి తమ సంస్థ నుంచి వచ్చే విద్యుత్ కార్ల అమ్మకాలు 10 లక్షల యూనిట్లకు చేరుతాయని టాటా మోటార్స్ అంచనా వేసింది. 2027 నాటికి మొత్తం కార్ల అమ్మకాల్లో విద్యుత్ కార్ల వాటా 25 శాతానికి చేరుతుందని టాటా మోటార్స్ తెలిపింది.

### ఈవీ మార్కెట్లోకి పేరున్న కంపెనీలు

విద్యుత్ కార్ల మార్కెట్‌లోకి పేరున్న కంపెనీలు పెద్ద సంఖ్యలో కొత్త మోడల్స్‌ను తీసుకురానున్నాయి. దేశీయ కంపెనీలుగా ఉన్న టాటా మోటార్స్, మారుతీ సుజుకీ, మహీంద్రా అండ్ మహీంద్రా కొత్త మోడల్స్‌ను తీసుకు వస్తున్నాయి. ఎంజీ మోటార్స్, టెస్లా, వియత్నాంకు చెందిన విన్‌ఫాస్ట్, వోక్స్‌వ్యాగన్, స్కోడా కంపెనీలు కూడా మన దేశ మార్కెట్‌లో దీర్ఘకాల ప్రణాళికతో విద్యుత్ కార్లను తీసుకు రానున్నాయి. కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇస్తే చైనాకు చెందిన బీవైడీ కంపెనీ కూడా దేశంలో ప్లాంట్ పెట్టేందుకు ఆసక్తిగా ఉంది. వీటితో పాటు మరికొన్ని పాపులర్ కంపెనీలు కూడా మన దేశంలో విద్యుత్ కార్లను తీసుకు రావాలని భావిస్తున్నాయి. రానున్న రెండు మూడు సంవత్సరాల్లో మారుతీ సుజుకీ, టయోటా కంపెనీల నుంచి పెద్ద సంఖ్యలో విద్యుత్ కార్లు రానున్నాయి. ప్రస్తుతం ఈ రెండు కంపెనీలు మార్కెట్‌లో పెద్ద సంఖ్యలో హైబ్రీడ్ కార్లను ప్రవేశపెడుతున్నాయి. ప్రస్తుతం రెండు విద్యుత్ కార్లను విక్రయిస్తున్న హ్యూండాయ్ కంపెనీ రానున్న సంవత్సరాల్లో కస్టమర్ల అభిరుచి మేరకు మరిన్ని మోడల్స్‌ను తీసుకు వస్తామని కంపెనీ సీఓఓ తరుణ్ గార్గ్ చెప్పారు. హ్యూండాయ్ 2019లో కోనా పేరుతో విద్యుత్ కారును తీసుకు వచ్చింది. తరువాత 2023లో ప్రీమియం మోడల్ ఐయానిక్5ని లాంచ్ చేసింది. ఈ కారు ఒకసారి ఛార్జింగ్‌తో 631 కి.మీ. రేంజ్ ఇస్తుందని కంపెనీ ప్రకటించింది. ఇప్పటి వరకు కంపెనీ ఈ కార్లను 1,100 యూనిట్లు విక్రయించింది. మరిన్ని విద్యుత్ మోడల్స్‌న తీసుకు వచ్చేందుకు కంపెనీ 20 వేల కోట్లు పెట్టుబడి పెడుతున్నట్లు తరుణ్ గార్గ్ తెలిపారు. దేశంలో విద్యుత్ కార్ల అమ్మకాల్లో రెండో స్థానంలో ఉన్న ఎంజీ మోటార్స్ ఇండియా కూడా రానున్న సంవత్సరాల్లో మరిన్ని కొత్త మోడల్స్‌ను తీసుకురానున్నట్లు ప్రకటించింది. ప్రస్తుతం ఎంజీ మోటార్స్ ఎంజీ జెడ్‌ఎస్, కామెట్ పేరుతో రెండు మోడల్స్‌ను విక్రయిస్తోంది. ఇప్పటి వరకు కంపెనీ 18 వేల విద్యుత్ కార్లను విక్రయించింది. కంపెనీ మొత్తం కార్ల అమ్మకాల్లో విద్యుత్ కార్ల వాటా 30 శాతంగా ఉందని కంపెనీ డిప్యూటీ ఎండీ గౌరవ్ గుప్తా తెలిపారు. జీరో పొల్యూషన్ మొబిలిటీపై నీతి ఆయోగ్ ఇచ్చిన పిలుపు మేరకు తమ కంపెనీ ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా 12 వేల ఛార్జింగ్ టచ్ పాయింట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపింది. వీటిలో పబ్లిక్ ఛార్జింగ్ పాయింట్లతో పాటు, కస్టమర్ హోం ఛార్జింగ్ పాయింట్లు కూడా ఉన్నాయని గుప్తా వివరించారు. భారత్‌లో విద్యుత్ కార్లతో పాటు, హైబ్రీడ్ కార్లు, ఐసీఈ ఇంజిన్ కార్ల అమ్మకాలు కలిసే ఉంటాయని టయోటా మోటార్ కార్పోరేషన్ ఛైర్మన్ ఆకియో టయోడా అభిప్రాయపడ్డారు. విద్యుత్ కార్లతో పాటు హైబ్రీడ్, ఇథనాల్ బ్లెండెడ్ హైడ్రోజన్, సీఎన్‌జీ టెక్నాలజీ ఆధారిత కార్లను కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం విద్యుత్ కార్ల కంటే హైబ్రీడ్ కార్ల వైపే కస్టమర్లు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారని మారుతీ సుజుకీ ఛైర్మన్ ఆర్‌సీ భార్గవా అభిప్రాయపడ్డారు. కస్టమర్లకు అనుగుణంగా పరిశ్రమకు మల్టీపుల్ టెక్నాలజీలతో తయారు చేసే కార్లు అవసరమని ఆయన చెప్పారు.



## కుప్పం రైతుల దాడి ఘటనపై డీజీపీకి లేఖ రాసిన చంద్రబాబు

చిత్తూరులు: కుప్పం నియోజకవర్గంలో రైతులపై దాడి ఘటనపై రాష్ట్ర డీజీపీకి టీడీపీ అధినేత చంద్రబాబు లేఖరాసారు. రైతులపై దాడి చేసిన వైసీపీ నేతలపై చర్యలు తీసుకోకపోవడాన్ని ప్రశ్నించారు. వైఎస్సార్సీపీ గూండాల దాడుల్లో బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీలు, మహిళలు వంటి బలహీన వర్గాలు టార్గెట్ అవుతున్నారు. గుడుపల్లె మండలం చీకాటిపల్లి పంచాయతీ వెంకటాపురంలో అధికార వైఎస్సార్సీపీ గూండాలు అమాయక రైతులపై దాడి చేశారు. వైసీపీ నేతల గూండా చర్యల వల్ల నియోజకవర్గంలో శాంతి భద్రతల సమస్యలు తరుచూ తలెత్తుతున్నాయి. వైసీపీ గూండాలు రైతులపై నిన్న సాయంత్రం 5 గంటలకు దాడి చేస్తే ఇప్పటికీ నిందితులను అరెస్టు చేయలేదు. వైఎస్సార్సీపీ జడ్పీటీసీ కృష్ణమూర్తి బాధితుల పట్టా భూమిలో అక్రమంగా రోడ్డు నిర్మాణానికి ప్రయత్నించారు. తమ భూమి గుండా రోడ్డు వేయడాన్ని రైతులు, భూ యజమానులు వ్యతిరేకించారు. జెడ్పీటీసీ కృష్ణమూర్తి అనుచరులతో కలిసి చేసిన దాడిలో గాయపడిన రైతులు ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. దాడికి కారణమైన దోషులను వెంటనే అరెస్టు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలి. బాధితులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు నష్టపరిహారం కూడా అందించాలని అయన లేఖలోపేర్కొన్నారు.

## అంగన్‌వాడీల సమ్మెపై జగన్ ప్రభుత్వం స్పందించాలి

తూర్పుగోదావరి జిల్లా: అంగన్‌వాడీల సమ్మెపై జగన్ ప్రభుత్వం స్పందించాలని టీడీపీ మాజీ మంత్రి పీతల సుజాత డిమాండ్ చేశారు. రంగంపేట మండలంలో అంగన్వాడీ టీచర్ పుష్పకుమారిని లైంగికంగా వేధించిన వైసీపీ ఎంపీటీసీ గోలి వెంకట కృష్ణను కఠినంగా శిక్షించాలని పీతల సుజాత అన్నారు.

## చట్ట విరుద్ధ ఫారెక్స్ ట్రేడింగ్‌పై ఆర్బీఐ కఠిన ఆంక్షలు

**ముంబై:** అక్రమ ఫారెక్స్ ట్రేడింగ్‌పై ఆర్‌బీఐ కఠిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. అనధికారిక ఫారెక్స్ లావాదేవీల్ల పాల్గొన్న ప్లాట్‌ఫామ్స్, వెబ్‌సైట్లతో పాటు 75 సంస్థలను ఆర్‌బీఐ గుర్తించింది. అక్రమ ఫారెక్స్ ట్రేడింగ్ కోసం బ్యాంకింగ్ ఛానెళ్లను దుర్వినియోగం చేయకుండా నిరోధించడానికి ఆర్‌బీఐ బ్యాంక్‌లు, కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతోంది. ఈ సంవత్సరం ప్రారంభంలో అక్రమ ఫారెక్స్ ట్రేడింగ్ కార్యకలాపాలకు సంబంధించి ఇద్దరు వ్యాపారవేత్తలను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అరెస్ట్ చేసింది. కోల్‌కతాలో ఉన్న నిందితులు 180 బ్యాంక్ ఖాతాలను నియంత్రించి, నిర్వహించారని దర్యాప్తులో తేలింది. సోషల్ మీడియా, సెర్చ్ ఇంజిన్లు, గేమింగ్ యాప్స్, ఇతర ప్లాట్‌ఫామ్స్‌లో తప్పుదారి పట్టించే ప్రకటనలను ఆర్‌బీఐ గుర్తించింది. కొన్ని సంస్థలు గుర్తింపు లేని ప్లాట్‌ఫామ్స్‌లో ఫారెక్స్ లావాదేవీలను జరుపుతున్నాయని, అవి ఫారిన్ ఎక్స్ఛేంజ్ మేనేజ్‌మెంట్ యాక్ట్-1999(ఫెమా) ప్రకారం చట్టపరమైన పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆర్‌బీఐ హెచ్చరించింది.

# లంచం...మంత్రుల కోసమే..

## వైరల్ గా మారిన తహశీల్దార్ కామెంట్

అనంతపురం, డిసెంబర్ 26,: ఉన్నతాధికారులు, మంత్రుల పర్యనటకు ఖర్చులు పెట్టుకోవాలని కాబట్టే లంచాలు తీసుకుంటున్నామని అంటున్నారు శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర తహసిల్దార్. ఒక్కొక్కరు వస్తే లక్షల్లో ఖర్చుపెట్టాల్సి వస్తుందని వాటికి తమ జీతాలు సరిపోవని... జేబుల్లోంచి తీసే పరిస్థితి కూడా లేదని ముస్రా వలీ తేల్చేశారు. ఓ వ్యక్తి నుంచి లంచం తీసుకోవాడనికి ఆయన చెప్పిన కారణాలతో కూడిన వీడియో ఇప్పుడు వైరల్‌గా అవుతోంది. మడకశిర తహసిల్దార్ కార్యాలయానికి వచ్చేవాళ్లు ఎవరైనా లంచాలు తీసుకురావాల్సింది. ఆ లంచాలను తహసిల్దార్ ముస్రా వలీ చాలా అందమైన కారణాలతో తీసుకుంటారు. ఈ మధ్యే అలానే ఓ భూ సమస్య పరిష్కారం కోసం రైతు వచ్చారు. ఆయనకి కూడా ముస్రావలీ లంచం డిమాండ్ చేశారు. ఎందుకు లంచం ఇవ్వాలని రైతు ప్రశ్నించారు. లంచాలు ఎందుకు తీసుకుంటారని రైతు అడిగిన ప్రశ్నకు ముస్రా వలీ చెప్పిన కారణాలు వింటే మైండ్ బ్లాంక్ అవుతుంది. ఉన్నతాధికారులు వచ్చినప్పుడు వారి ఖర్చులు ఎవరు భరించాలని ప్రశ్నిస్తున్నారు ముస్రా వలీ. కార్యాలయం నిర్వహణ ఖర్చులు ఎక్కడి నుంచి వస్తాయని అంటున్నారు. అందుకే లంచాలు తీసుకోక తప్పడం లేదని కవర్ చేసుకుంటున్నారు. అక్కడితో ఆగిపోని ముస్రా వలీ ఈ మధ్య కాలంలో వచ్చిన ప్రముఖుల టూర్‌ల సంగతి వారి తిండి మెనూ గురించి వివరించారు. తాను మడకశిరలో జాయిన్ అయిన కొత్తలో మంత్రి వచ్చారని అప్పుడు తనకు లక్షకుపైగా ఖర్చు అయిందని బోరుమన్నారు. ఆ ఖర్చులో ఒక్కపైసా కూడా ప్రభుత్వం నుంచి రాలేదని... లంచాలు తీసుకోకుంటే ఆ డబ్బులు ఎక్కడి నుంచి తీసుకురావాలని అంటున్నారు. అంతేకాదు రీసెంట్‌గా వచ్చిన ఉన్నతాధికారి టూర్ గురించి కూడా ముస్రా వలీ వివరించారు. ఈనెల 13వ తేదీ టెక్స్‌టైల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సునీత వచ్చారని ఆమె కోసం భారీగా ఖర్చు చేసినట్టు తెలిపారు. ఆమె భోజనం ఖర్చే లక్షల్లో అయిందని అన్నారు. ఆమె వచ్చినప్పుడు ఉన్నతాధికారుల నుంచి భోనానికి మెనూ వచ్చిందని చదివి వినిపించారు. ఆ ఫుడ్ ఏదీ మడకశిరలో దొరకదని హిందూపురం నుంచి తెప్పించానని వివరించారు. ఇలా ఎవరు వచ్చినా తాము ఖర్చులు భరించాల్సి ఉంటుందని వాటిని తమ జేబులోంచి పెట్టుకోవడం కుదరదని అంటున్నారు ముస్రా వలీ. అందుకే లంచాలు తీసుకోవాల్సి ఉంటుందని సర్ది చెప్పారు. శరీరంలో చాలా పుండ్లు ఉంటాయని కొన్ని మాత్రమే బయటకు కనిపిస్తాయని కొన్ని కనిపంచవని... చూపిస్తే కనిపిస్తాయన్నారు. అలాంటిదే తమ పరిస్థితి అని వివరించారు. అక్కడ ఉన్న వారు ఎవరు తహసిల్దార్ ముస్రా వలీ మాట్లాడన మాటలను రికార్డు చేసి సోషల్ మీడియాలో పెట్టారు. అంతే విషయం ఉన్నతాధికారుల వద్దకు చేరింది. రెవెన్యూ శాఖలో జరుగుతున్న అవినీతి బహిర్గతమైంది. దీంతో ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు విచారణ చేపట్టారు. అనంతరం తహసిల్దార్ ముస్రా వలీని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు.

# 60 సీట్లలో పోటీ చేయండి

### కలకలం రేపుతున్న హరిరామజోగయ్య లెటర్



ఏలూరు, డిసెంబర్ 26, :అసెంబ్లీ ఎన్నికల తర్వాత చంద్రబాబే ముఖ్యమంత్రిగా ఉంటారని నారా లోకేష్ చేసిన వ్యాఖ్యలపై హరిరామ జోగయ్య రాసిన ఓ లేఖ వివాదాస్పదమయింది. ఆ లేఖను వైసీపీ నేతలు విస్తృతంగా ప్రచారం చేయడంతో జనసేన వర్గాల ద్వారా మరో లేఖ విడుదల చేశారు. పవన్ కల్యాణ్ నుంచి తనకు స్పష్టమైన సమాచారం అందిందని.. లోకేష్ చెప్పినట్లుగా సీఎం నిర్ణయం జరగలేదని తెలిసిందన్నారు. గత ఎన్నికల్లో పది వేలకపైగా ఓట్లు వచ్చిన అరవై నియోజకవర్గాలను జనసేన పార్టీ తీసుకుని పోటీ చేయాలని హరిరామ జోగయ్య సూచించారు. జనసైనికులు అందరూ ఓపికగా ఉండి.. ఎన్నికల్లో టీడీపీ, జనసేన కూటమిని అధికారంలోకి తీసుకు రావాలని సూచించారు. ఇంతకు ముందు హరిరామ జోగయ్య పేరుతో ఓ లెటర్ వైరల్ అయింది. కాపు సామాజికవర్గానికి పవన్ కల్యాణ్ ఏదో చేస్తాడని ఇన్నాళ్లు నమ్ముతూ వచ్చాం.. కానీ, జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే ప్రతిపక్షాలు చేస్తున్న ప్యాకేజీ ఆరోపణలు నిజమనిపిస్తున్నాయి అంటూ ఆలేఖ సారాంశంగా ఉంది.. అయితే, సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న లేఖ తన నుంచి వచ్చింది కాదని మాజీ మంత్రి హరిరామ జోగయ్య స్పష్టం చేస్తూ మరో లేఖ విడుదల చేశారు. టీడీపీ–జనసేన మైత్రిని దెబ్బతీసే విధంగా వైసీపీ సానుభూతి పరులు 'కాపు సామాజిక వర్గానికి ఒకవిన్నపం' అంటూ నా పేరుతో ఫేక్ లెటర్ విడదల చేశారని ఆవేదన వ్యక్తం చేశారు జోగయ్య.. దీన్ని జనసైనికులు గమనించాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజలకు మరీ ముఖ్యంగా కాపు సామాజిక వర్గానికి ముఖ్యమైన గమనిక అంటూ లేఖ విడుదల చేశారు.. చీప్ ట్రిక్స్ కి పాల్పడుతూ వైసీపీ వారి ట్రాప్ లో పడకుండా తప్పుడు వార్తలను నమ్మకుండా పవన్ కల్యాణ్ సీఎం పీఠం అధిష్టించేవరకు అంతా ఆయన వెంట ఉండాలని లేఖలో మాజీ మంత్రి హరిరామ జోగయ్య లేఖ విడుదల చేశారు. హరిరామ జోగయ్య ప్రస్తుతం జనసేన పార్టీలో లేరు. కాపు సంక్షేమ పేరుతో ఓ సంఘం తరపున లేఖలు రాస్తున్నారు. జోగయ్య రాస్తున్న లేఖలను వైసీపీ వైరల్ చేస్తోంది. కులాల మధ్య చిచ్చు పెట్టేలా వ్యవహరిస్తోందని జనసేన ఆగ్రహం వ్యక్తం చేసింది.

